


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శనివారం 2 ఆగస్టు 2025 పేజీలు 8


## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలి
- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** డెంగ్యూ,మలేరియా, చికెన్ గున్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శుక్రవారం డ్రై డే కార్యక్రమంలో భాగంగా మహబూబ్ నగర్ పట్టణంలోని సుభాష్‌నగర్ వార్డ్ నెంబర్ 47లో డ్రైడే సందర్భంగా ఇంటింటా పరిసరాలను పరిశీలించారు. డెంగ్యూ సోకిన ఇంటిని, పరిశీలించి డెంగ్యూ సోకినబాలికతో కలెక్టర్ మాట్లాడారు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స చికిత్స తీసుకున్నట్లు,ఇప్పుడు బాగానే ఉందని బాలిక కలెక్టర్‌కు తెలియ చేశారు. డెంగ్యూ వచ్చిన ఇంటి పరిసరాలు సందర్శించి తగు సూచనలు చేశారు. .ఇంటి వెనుక వినియోగించని వాష్ రూంలు అందులో చెత్త,నీరు నిల్వ ఉండడం గమనించి వాటిని తొలగించాలని నగర పాలక సంస్థ కమిషనర్‌ను ఆదేశించారు.ఇంటిలో వాటర్ సంపును పరిశీలించారు. స్థానిక ప్రజలతో మాట్లాడుతూ ప్రజలు డెంగ్యూ, మలేరియా, విషజ్వరాలు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటిని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలన్నారు. వైద్య ఆరోగ్య, శానిటేషన్ సిబ్బంది అన్ని ప్రాంతాల్లో పారిశుధ్య చర్యలు తీసుకోవాలని, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ శానిటేషన్, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక అభివృద్దే ప్రభుత్వం లక్ష్యం

- ప్రభుత్వ పథకాలు మహిళల పేర్లతో అమలు
- రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్, క్రీడలు యువజన సర్వీసులు మరియు మత్స్యశాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి





**ఊట్కూర్ మేజర్‌న్యూస్:** మహిళలఆర్థిక అభివృద్దే ప్రభుత్వం లక్ష్యమని, అందుకే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ పథకాలన్నీ (గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీ లేని రుణాలు, కళ్యాణ లక్ష్మి, షాదీముబాకర్) మహిళల పేర్లతోనే అమలు చేస్తున్నారని రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్, క్రీడలు యువజన సర్వీసులు మరియు మత్స్యశాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితే కుటుంబాలు, ఊర్లు, జిల్లా, రాష్ట్ర అభివృద్ధికి దోహదం అవుతాయన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదిక హాల్ లో ఏర్పాటు చేసిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ప్రగతికి పెద్దపీట వేసిందని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. కొత్త రేషన్ కార్డుల పంపిణీ కొన్నేళ్ళ కల అని, ప్రజల అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం ఉండాలని, అందులో రేషన్ కార్డులు అనేవి చాలా చిన్నదని, రేషన్ కార్డులు లేక, కొత్త పేర్లు నమోదు కాక నిరుపేదలు సతమతమైనా పదేళ్ళలో గత ప్రభుత్వం

మిగతా 2లో

## గ్రామ గ్రామాన రేషన్ కార్డుల జాతర

- కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మెగారెడ్డి
- ఒకే రోజు 2014 రేషన్ కార్డుల పంపిణీ
- పదేళ్లుగా ఒక్క రేషన్ కార్డు ఇవ్వని బిఆర్ఎస్





**పెబ్బేరు మేజర్‌న్యూస్:** పెబ్బేరు మండల కేంద్రంలో సహారా ఫంక్షన్ హాల్లో నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో 2014 మంది లబ్ధిదారులకు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అందచేశారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరికి కూడా రేషన్ కార్డు మంజూరు చేసిన పాపాన పోలేదని ఎమ్మెల్యే విమర్శించారు. నేటి ఇందిరమ్మ రాజ్యంలో గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డుల పంపిణీతో గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొందన్నారు. గ్రామ గ్రామాన వందల వేల సంఖ్యలో కొత్తరేషన్ కార్డులు మంజూరు అవ్వడంతో నిరుపేదలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం నేడు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం, రేషన్‌కార్డుల పంపిణీతో నిరుపేదలు గ్రామాలలో ఎంతో ఆనందంగా ఉన్నారన్నారు.వనపర్తి నియోజకవ ర్గంలో నాయకులు తనతో అభివృద్ధితో పోటీపడాలని అనవసరమైన విమర్శలు చేయకూడదని ఎమ్మెల్యే సూచించారు. దాదాపు మరో 300 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను త్వరలోనే చేపట్టబోతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. వనపర్తి నియోజకవర్గంలో గత 40 సంవత్సరాలలో లేని నికృష్ట పాలన గత పదివేలలో కొనసాగిందని, పదేళ్లలో కబ్జాలపై దృష్టి పెట్టారే తప్ప అభివృద్ధిపై పెట్టలేదని ఆయన విమర్శించారు. వనపర్తి నియోజకవర్గానికి నేను ఎమ్మెల్యే ఎలాగో కేటీఆర్ కూడా ఎమ్మెల్యే లేనని ఎమ్మెల్యే స్థాయి నాయకుడికి ముఖ్యమంత్రి సమాధానం ఇవ్వాల్సిన అవసరం లేదని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిపై ఎలాంటి చర్చకైనా తాము సిద్ధంగా ఉన్నామని ఎక్కడికైనా వస్తామని ఎమ్మెల్యే కేటీఆర్ కు నేరుగా సవాల్ విసిరారు.

## జిల్లా కేంద్రంలోని బస్తీ దవాఖానను ఆకస్మికంగా తనిఖీ

- రైతులకు యూరియా, ఫర్టిలైజర్ అందుబాటులో ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్





**గద్వాల ప్రతినిధి మేజర్‌న్యూస్:** వర్షాకాలంలో వ్యాప్తి చెందే సీజనల్ వ్యాధులను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని బస్తీ దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వైద్య సేవలు ప్రజలకు సమర్థవంతంగా అందించేందుకు అధికారులు పూర్తిస్థాయిలో పని చేయాలని అన్నారు. ఆశ వర్కర్ల వద్ద జ్వరం, దగ్గు వంటి సీజనల్ వ్యాధుల నివారణకు అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. దోమల నివారణకు బ్లీచింగ్, ఆయిల్ బాల్స్, కిరోసిన్ వంటివి వినియోగించాలని,

మిగతా 2లో

## గద్వాల రైల్వే స్టేషన్‌ను సందర్శించిన సెంట్రల్ రైల్వే జీఎం

### - అభివృద్ధి పనులను పరిశీలించిన సౌత్ సెంట్రల్ రైల్వే మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీ వాస్తవ



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** జిల్లాలోని జోగులాంబ హాల్ట్, గద్వాల రైల్వే స్టేషన్ లను శుక్రవారం సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీ వాస్తవ సందర్శించారు. జోగులాంబ హాల్ట్ వద్ద నిర్మిస్తున్న కోచ్ ఫ్యాక్టరీని, గద్వాలలో జరుగుతున్న రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను జీ.యం. శ్రీవాస్తవ పరిశీలించారు. ఈ సందర్భంగా సెంట్రల్ రైల్వే జీఎం మాట్లాడుతూ వచ్చే జూన్ నాటికి జిల్లాలో ప్రయాణికులకు అనుకూలంగా ఉండటానికి గద్వాల రైల్వే స్టేషన్ లో జరుగుతున్న రైల్వే పనులన్నీ త్వరిత గతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపడతామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైల్వే స్టేషన్ మాస్టర్ మరియు రైల్వే అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేపు ఉమ్మడి జిల్లా కవులు రచయితల డైరెక్టరీ ఆవిష్కరణ సభ

**పాలమూరు మేజర్‌న్యూస్:** రేపు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కవులు, రచయితల డైరెక్టరీ 2025 ఆవిష్కరణ సభ ఉంటుందని తెలంగాణ సాహితీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.డి ఖాజా మైనుద్దీన్, కొప్పోలు యాదయ్య, ప్రచార కార్యదర్శి ప్రమోద్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక వాగ్దేవి జూనియర్ కళాశాలలో ఉదయం 9 గంటలకు ఎండి ఖాజా మైనుద్దీన్ అధ్యక్షతన జరగనున్నదని తెలిపారు. ముఖ్యఅతిథి, ఆవిష్కర్తగా తెలంగాణ సాహితీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఆనందచారి, విశిష్ట అతి థులుగా జిల్లా కళాకారుల సంఘం అధ్యక్షులు ప్రముఖ సీనియర్ న్యాయవాది మనోహర్ రెడ్డి, తెలంగాణ సాహితి రాష్ట్ర అధ్యక్షులు వల్లభాపురం జనార్దన పాల్గొంటారని పేర్కొన్నారు. ఆత్మీయ అతిథిగా వాగ్దేవి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షులు బాదేపల్లివెంకటయ్య గౌడ్ హాజరుకానున్నారని తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని కవులు, రచయితలు పాల్గొని విజయవంతం చేయాలని ప్రకటనలో కోరారు. మధ్యాహ్నం భోజన వసతి ఉంటుందని వారు తెలిపారు.

## ఎవరైనా లంచం అడిగితే...కాల్ చేయండి.



**మహబూబ్‌నగర్ అర్బన్‌న్యూస్:** అవినీతి అధికారుల భరతం పట్టేందుకు ఏసీబీ మరింత దూకుడును ప్రదర్శిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064 పై ప్రచారానికి శ్రీకారం చుట్టింది. ముందుగా గ్రామీణ ప్రాంతాల్లో టోల్ ఫ్రీ నెంబర్ పై ప్రచారం చేసేందుకు మహబూబ్ నగర్, నిజామాబాద్ జిల్లాలోని ఆర్టీసి బస్సులు, ఆటోలలో టోల్ ఫ్రీ నెంబరుకు సంబంధించిన స్టికర్లను అంటించారు. శనివారం నుంచి పట్టణ ప్రాంతాల్లో ఈ స్టిక్కర్ లను అంటిస్తున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ఈ స్టిక్కర్ పై ప్రభుత్వ కార్యాలయాల్లో మిమ్మల్ని ఎవరైనా లంచం డిమాండ్ చేసినా, వేధించినా వెంటనే డయల్ 1064 అంటూ ఏసీబీ అధికారులు ముద్రించారు. ఈ నెంబరుకు ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంటాయని ఏసీబీ అధికారులు భరోసా ఇస్తున్నారు.

## జూరాలకు పెరుగుతున్న వరద ప్రవాహం

**ధరూర్ మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులోకి అతి భారీగా వరద ప్రవాహం వచ్చి చేరుతుంది అంతే మొత్తంలో కూడా దిగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టుకు నీటి విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఎగువ మహారాష్ట్ర రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో కృష్ణ పరివాహక నదులకు భారీగా వరద ఆల్మట్టి డ్యామ్ దిగువ రెండు లక్షల 15 వేల క్యూసెక్కుల వరద ఎగువ నారాయణ పూర్ డ్యామ్‌కు, అక్కడి నుండి జూరాలకు భారీ వరద ప్రవాహం కొనసాగే అవకాశం ఉందని ప్రాజెక్ట్ అధికారులు తెలిపారు.ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 9,657 టీఎంసీలు కాగా ప్రస్తుత నీటి మట్టం 7,498 టీఎంసీలుగా ఉన్నది. స్పిల్ వే గేట్ల ద్వారా 19 గేట్లు ఎత్తి 1,86,329 క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టుకు విడుదల చేస్తున్నారు. అలాగే ఐదు యూనిట్లలో విద్యుత్ ఉత్పత్తి కోసం 23,729 క్యూసెక్కుల నీటిని ఆవిరి రూపంలో 44 క్యూసెక్కుల నీరు నెట్టెంపాడు లిఫ్ట్ ద్వారా 750 క్యూసెక్కుల నీటిని బీమా లెఫ్ట్ 2 ద్వారా 750 క్యూసెక్కుల నీటిని కోయిల్ సాగర్ లిఫ్ట్ ద్వారా 315 క్యూసెక్కుల నీటిని ఎడమ కాలువ ద్వారా 1250 కుడి కాలువ ద్వారా 650 క్యూసెక్కుల నీటిని సమాంతర కాలువ ద్వారా 600 క్యూసెక్కుల నీటిని మొత్తం 2,13,567 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు.

## జిల్లాలో 30 పోలీస్ యాక్ట్‌జి - సభలు ర్యాలీలకు తప్పనిసరి అనుమతి

**పాలమూరు మేజర్ న్యూస్:** ఈనెల 31 వరకు 1861 (30) పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని, అనుమతి లేకుండా సభలు, ర్యాలీలు నిర్వహించవద్దని, ఎస్పీ డి.జానకి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కత్తులు, చాకులు, కర్రలు, జెండా కర్రలు, దుడ్డుకర్రలు, తుపాకులు ప్రేలుడు పదార్థములు, నేరమునకు పురిగొల్పే నిషేధిత ఆయుధాలు వాడరాదని పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే లౌడ్‌స్పీకర్లు, డీజేలు నిషేధించబడ్డాయని, నియమాలు ఉల్లంఘిస్తే 30 పోలీస్ ఆక్ట్ 1861 కింద శిక్షార్హులు అవుతారని ప్రకటనలో వెల్లడించారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ... కొత్త రేషన్ కార్డుల పంపిణీ

### - కాంగ్రెస్ పార్టీ నర్వ మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్



**నర్వ మేజర్ న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ, మరియు రేషన్ కార్డ్స్ పంపిణీ కార్యక్రమం శుక్రవారం రోజు లంకాల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు మరియు నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ చేసి కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈరోజు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నెరవేరుస్తున్న శుభ సందర్భంగా లంకాల గ్రామస్తులు ఎంతో సంతోష వ్యక్తం చేశారు. అదేవిధంగా గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వక ఎన్నో ఏళ్ల నుండి ఎదురుచూస్తున్న ప్రజలు ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం వల్ల చాలా సంతోష వ్యక్తం చేశారు. మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి గారికి రుణపడి ఉంటామని హర్ష వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ సెక్రెటరి అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా మహబూబ్నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ జన్మదిన వేడుకలు



**పాలమూరు మేజర్ న్యూస్:** మహబూబ్‌నగర్ మాజీ మున్సి పల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆనంద్ గౌడ్‌ను ఘనంగా సన్మానించి,కేకు కట్ చేసి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు భాస్కర్, కార్యదర్శి కెఎస్‌రెడ్డి, నాయకులు సుల్తాన్, శివకుమార్, రహిమాన్, ఎన్ఎస్ రెడ్డి,వేమారెడ్డి, ఇసాక్ సుల్తాన్, సత్య సీ లా రెడ్డి పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలోని బస్తీ దవాఖానను ఆకస్మికంగా తనిఖీ

(మొదటిపేజీ తరువాయి)

గతంలో ఎక్కువ కేసులు నమోదైన ప్రాంతాలలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో గర్భిణులను వెంటనే జిల్లా ఆసుపత్రికి తరలించాలన్నారు. వైద్యసిబ్బంది పూర్తి నిబద్ధతతో విధులు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. రైతులకు యూరియా, ఫర్టిలైజర్ అందుబాటులో ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. గద్వాల్ మండలంలోని గంజిలో ఉన్న చిన్న కిష్టయ్య ట్రేడింగ్ కంపెనీ గోదాంను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, యూరియా స్టాక్, నాణ్యత, ఈ-పాస్ నమోదు ప్రక్రియను పరిశీలించారు.ప్రతి రైతు నుండి ఆధార్ వివరాలు సేకరించి మాత్రమే యూరియా విక్రయాలు జరగాలని, అధిక ధరలకు విక్రయాలు జరిగినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువుల మొత్తం నిల్వలు, వినియోగ వివరాలతో సమగ్ర నివేదికను తక్షణమే ఇవ్వాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు. ఏవైనా కొరతలు ఉంటే, వెంటనే ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి సిద్దప్ప,జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సంగీతలక్ష్మి, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక అభివృద్దే ప్రభుత్వం లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

పేదలకు రేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు. ఈ 18 నెలల్లో నియోజకవర్గంలో అభివృద్ధి చేశానని ఈ జిల్లా వాసి రేవంత్ రెడ్డి సీఎం కావడంతో జీవో 69 ద్వారా 4500 కోట్లతో మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేశారని, కానీ ఈ ఎత్తిపోతల పథకాన్ని కూడా ప్రతిపక్షం అడ్డుకుంటుందని, మక్తల్ నుంచి నీళ్లు వెళ్లే ఊరుకోమని ప్రకటనలు చేస్తున్నారని, ఆ మాటకొస్తే ఆల్మట్టి, నారాయణపూర్ నుంచి నీరు వదలక పోతే మన పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు. దాదాపు లక్షా 25 వేల ఎకరాలకు సాగు నీరు అందించే ఈ ఎత్తిపోతల పథకం వేరే ఎవరు సీఎం అయినా సాధ్యం అయ్యేది కాదని ఆయన తెలిపారు. ప్రతి మండలంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ జరుగుతోందని, కొత్త కార్డుల ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని, అర్హులైన వారు మీసేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకుంటే కొత్త కార్డులు వస్తాయని తెలిపారు. సీఎం ఏప్రిల్ నెలలో ప్రారంభించిన సన్న బియ్యం కార్యక్రమానికి క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని చెప్పారు. రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం , బిల్లుల చెల్లింపు వేగంగా కొనసాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్, హౌసింగ్ పీడీ శంకర్, ఎంపీడీవో ధనుంజయ గౌడ్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, సివిల్ సప్లయర్ ఆఫీసర్, ఇన్చార్జి తాసిల్దార్ సతీష్, ధన్వాడ తాసిల్దార్ సింధుజ, ఆర్డీఓ రామచందర్ నాయక్, మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షులు కాంత్ కుమార్, ఆత్మకూర్ మార్కెట్ చైర్మన్ రహమతుల్లా, మాజీ జడ్పిటిసి సూర్యప్రకాశ్ రెడ్డి, నారాయణరెడ్డి, మణెమ్మ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కొక్కు లింగం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ రెడ్డి, కేపీ శివరామరాజు, దుర్గం శీను కె వెంకటేష్ ఎస్ రవికుమార్, ఎం అశోక్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన రేషన్ కార్డుల జాతర

(మొదటిపేజీ తరువాయి)

నేటి ఇందిరమ్మ రాజ్యంలో మహిళా సాధికారత కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఈ క్రమంలోనే మహిళలకు వడ్డీ లేని రుణాలు, మహిళా సంఘాల భాగస్వామ్యంతో ఆర్టీసి బస్సులు కొనుగోలు, పెట్రోల్ బంకుల ఏర్పాటు, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులుగా నియమించి ప్రధానోపాధ్యాయులకు సైతం హాజరు తీసుకునే పవర్ మహిళలకు ఇచ్చింది నేటి రేవంత్ సర్కార్ అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని, ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా పౌర శాఖ అధికారులు విశ్వనాథ్, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి, వైస్ చైర్మన్ విజయ్ వర్ధన్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,గంధం రాజశేఖర్, వెంకట్ రాములు యాదవ్,రంజిత్ కుమార్, వెంకటేష్ సాగర్ దయాకర్ రెడ్డి, సురేందర్ గౌడ్, యాపార్ల రాం రెడ్డి, రమణ, సత్య రెడ్డి, రాములు యాదవ్, షకీల్, వేణు, లక్ష్మణ్ వార్డ్ ఇంచార్జిలు మాజీ సర్పంచులు, తాసిల్దారులు, అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టైగర్ జాతీయ అవార్డు గ్రహీత బీట్ ఆఫీసర్ పాషాకు సన్మానం



**లింగాల, మేజర్ న్యూస్:** తెలంగాణ అమ్రాబాద్ పులుల అభయారణ్యంలో పులుల సంఖ్యను పెంచడానికి చేసిన విశేష కృషికి గాను జాతీయ పులుల దినోత్సవం రోజున జాతీయస్థాయిలో టైగర్ అవార్డు పొంది ఈ ప్రాంతానికి గుర్తింపు తెచ్చిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఎండీ.ఖాదర్ పాషా ను శుక్రవారం లింగాలలో మజీద్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఢిల్లీలోని జూలాజికల్ పార్కు సమావేశ మందిరంలో జూలై 29 న గ్లోబల్ టైగర్స్ డే 2025 సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలోని లింగాల, పద్మనాభపల్లి విభాగాల ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఎండీ. ఖాదర్ పాషాకు కేంద్ర పర్యావరణం, అటవీశాఖ మంత్రి భూపేందర్ యాదవ్ చేత టైగర్ అవార్డును స్వీకరించారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ అమ్రాబాద్ టైగర్ రిజర్వులో గత 33 ఏళ్లుగా పులుల సంరక్షించి, పులుల సంతతి అభివృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని ఏర్పరచి పులుల సంఖ్యను పెంచేందుకు ఖాదర్ పాషా కృషి చేశారని గుర్తుచేశారు. ఫారెస్ట్ వాచర్స్ బేస్ క్యాంపులకు వెళ్లి పులుల సంరక్షణ, అడవుల పరిరక్షణకు విశేష కృషి చేశారన్నారు. అవార్డు గ్రహీత బీట్ ఆఫీసర్ ఖాదర్ పాషా మాట్లాడుతూ ఈ అవార్డుతో తనపై మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. టైగర్ అవార్డుకు ప్రతిపాదించిన డిఎఫ్ఓ గోపిడి రోహిత్ రెడ్డి ఇతర అధికారులకు, సహచరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షులు ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలి

**- అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్**



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్యం పైన తగిన జాగ్రత్తలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ పేర్కొన్నారు. శుక్రవారం మండలపరిధిలోని హన్మసానిపల్లి, కూచూర్ గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలను, గ్రామపంచాయతీ రిజిస్టర్లను, ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సందర్శించి, గ్రామాలలో పారిశుద్ధ్యనికి గ్రామపంచాయతీ సిబ్బంది తీసుకుంటున్న చర్యలను,పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని, అంగన్వాడి కేంద్రాలలో అందిస్తున్న పౌష్టికాహారాన్ని పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు వర్షాకాలం వ్యాధులు సోకే ప్రమాదం ఉన్నందున వైద్య సిబ్బంది తగిన జాగ్రత్తలు పాటిస్తూ ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల సంపూర్ణ అవగాహన కల్పించాలని, గ్రామంలో నీరునిల్వ ఉండకుండా మురికి కాలువలను శుభ్రపరచాలని, గ్రామాలలో చుట్టుపక్కల పిచ్చి మొక్కలు పెరగకుండా జాగ్రత్తలు చేపట్టాలని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల మేరకు త్వరితగతిన ఇంటి నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని,ప్రతి గ్రామంలో వనమహోత్సవ లక్ష్యాలను పూర్తి చేయాలని, పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడాలని,పాఠశాల విద్యార్థులకు అంగన్వాడి కేంద్రాలలో నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని భోజనముగా అందించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయరాం నాయక్, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీఓ నసీర్ అహ్మద్, ఏపీవో జ్యోతి, పంచాయతీ కార్యదర్శి రాజేష్ పాల్గొన్నారు.

# జూరాల నిండినా చెరువులు నిండడం లేదు?

**- చెరువు, కుంటలను నింపడంలో ప్రభుత్వం విఫలం**

**- సిపిఐ మండల కార్యదర్శి జి.రంగన్న**



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** గత నెల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆల్మట్టి, జూరాల డ్యాం నిండు కుండలా నిండిపోయి నా, వేల క్యూసెక్కుల నీరు కిందికి వృధాగా ప్రవహించడం ప్రజలు చూస్తున్న విషయం యదార్ధమే. అంతలా వర్షాలు కురిసి జూరాల డాం నిండుగా ఉండి నీరు కృష్ణా నది పొడవునా వృధాగా పారుతున్నా చెరువులు, కుంటలు నింపడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం తగదని సిపిఐ మల్దకల్ మండల కార్యదర్శి జి. రంగన్న ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నడిగడ్డ ప్రాంతంలోని తక్కువ వర్షాలు కురవడంతో పత్తి పంటలు మొగ్గ దశకు వచ్చిన సందర్భంలో వర్షాలు లేక పత్తి పంటలు ఎండి రైతు కళ్ళల్లో నీరుగారుస్తున్నాయని,రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ అధికారులు నడిగడ్డలోని తుంగభద్ర మరియు కృష్ణానది నదుల తీరాల మధ్య ఉన్న నాగర్ దొడ్డి, ముగోనిపల్లి,ర్యాలంపాడు, తాటికుంట డ్యాం లను వెంటనే నింపి దిగువన ఉన్న చెరువులను కుంటలను రైతుల అవసరాలను తీర్చుకునే విధంగా ప్రభుత్వ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ మల్దకల్ మండల కార్యదర్శి రంగన్న. సిపిఐ ఎలుకూరు గ్రామ కార్యదర్శి వై.టి. లక్ష్మన్న మరియు గ్రామ ప్రజలు, రైతులు మల్లన్న,నీల రంగన్న, బంగి రామయ్య, డొంగు నారాయణ,ఆర్. నర్సింహులు,టి.గోపాల్. పాప గారి ఆంజనేయులు, మహబూబ్, వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# రెండు లక్షల 50 వేలు ఎల్వోసీ అందజేసిన ఎమ్మెల్యే



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన బోడోల చిన్నయ్య కుటుంబానికి రెండు లక్షల 50 రూపాయలు ఎమ్మెల్యే మెగా రెడ్డి ఎల్ వో సి అందజేశారు హైదరాబాదులో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నయ్య కు వైద్యం కోసం అందజేశారు అయితే మెరుగైన వైద్య కోసం కాంగ్రెస్ నాయకులు కొంకి రమేష్ సత్య శిలారెడ్డి శివన్న లు మరికొంత ఆర్థిక సహాయం చేయాలని ఎమ్మెల్యే మెగా రెడ్డి దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మరో రెండు లక్షల 50 వేల రూపాయలు ఎల్ వో సి నీ ఎమ్మెల్యే అందజేశారు ఈ కార్యక్రమంలో వెంకటయ్య తదితరులు ఉన్నారు.

# పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డు ఇవ్వడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**- ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారు**

**- మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగ ప్రశాంత్**



**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్:** కొత్తకోట మండలం విలియం కొండ, మిరాసిపల్లి గ్రామంలో సమన్వయ కమిటీ సభ్యుల ఆద్వర్యంలో నిర్వహించిన సమావేశంలో సమన్వయ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. మార్కెట్ చైర్మన్ పల్లెపాగా ప్రశాంత్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పాలనలో కొత్త రేషన్ కార్డుల కోసం ఆఫీసుల చుట్టూ ప్రజలు తిరిగినా పట్టించుకోలేదని మార్కెట్ చైర్మన్ అన్నారు. తెలంగాణ ఏర్పడ్డాక రెండు సార్లు ప్రజలు బీఆర్ఎస్ కు అవకాశం ఇస్తే ప్రజలకు ఏ మేలు చేయలదేని ధ్వజమెత్తారు. రేషన్ కార్డులు, పేదలకు ఇళ్ల విషయంలో గత ప్రభుత్వం విఫలం అయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి అవకాశం ఇస్తే మార్పు తెచ్చి చూపిస్తామని హామీ ఇచ్చామని, తాము అధికారంలోకి రాగానే మార్పు మొదలు పెట్టామన్నారు. ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు, కొత్తరేషన్ కార్డులు ఈ ప్రభుత్వం అందజేస్తున్నదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని, రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లే పాగు ప్రశాంత్, మండల అధ్యక్షుడు నగరపు బీచుపల్లి టౌన్ అధ్యక్షులు పోతులపల్లి శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాపయ్య గారి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ చర్లపల్లి శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సాయిరెడ్డి,మాజీ సిడిసి చైర్మెన్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సురేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుంత రమణ, గోకరయ్య, శ్రీధర్ రెడ్డి, మాజీ సింగిల్ విండ డైరెక్టర్ రామ్లాల్, సుభాష్, మాజీ సర్పంచ్ శివరాం, మాజీ సర్పంచ్ శివరాజు, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు ముస్తఫా, వహీద్, రమేష్ నాయక్, గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, శ్రీశైలం నాయుడు, రఘు వీరా రెడ్డి, నరేందర్, గ్రామ అధ్యక్షుడు శివ కిరణ్, ఉల్లెంకొండ శేఖర్ రెడ్డి, నీలవర్ధన్ రెడ్డి, గిన్నె శ్రీనివాస్ రెడ్డి, పెయింటర్ రాములు, నందు, అశోక్, రమేష్, భీమన్న, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు నైపుణ్యంతో కూడిన శిక్షణ కల్పించేందుకే సెట్విన్ కేంద్రం

**- ఎమ్మెల్యే 4.5లక్షల సొంత ఖర్చులతో శిక్షణ**

**- క్రీడా శాఖల మంత్రి వాకిటి శ్రీహరి చేతల మీద ప్రారంభం**

**- మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత**



**జడ్చర్ల అర్బన్, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం నిరుద్యోగులకు నైపుణ్యంతో కూడిన శిక్షణను అందించేందుకు సెట్విన్ కేంద్రం ద్వారా సర్టిఫికెట్ కోర్సులు అందజేస్తుందని జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత అన్నారు. శుక్రవారం ఆమె పట్టణంలోని జాతీయ రహదారి సమీపంలో ఏర్పాటు చేస్తున్న సెట్విన్ శిక్షణ కేంద్రంలో పనులు పరిశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చొరవతో జడ్చర్ల నియోజకవర్గంలోనీ నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలనే సదుద్దేశ్యంతో ప్రభుత్వ అనుమతులు తీసుకొని తన సొంత డబ్బులు 4.5లక్షలతో దాదాపు 400 మందికి శిక్షణ ఇప్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇక్కడ మహిళలకు బ్యూటీ పార్లర్, కుట్టు మిషన్, మగ్గం, యువతి, యువకులకు సెల్ ఫోన్ రిపేర్, ఏసీరిపేర్, కంప్యూటర్ తదితర అంశాలలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ నెల 8వ తేదీన రాష్ట్ర పశు సంవర్ధక, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి పేర్కొన్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో నీ చదువుకున్న ప్రతి ఒక్క నిరుద్యోగ యువతి యువకులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని సర్టిఫికెట్ తీసుకోవాలని, ఆ సర్టిఫికెట్‌తో కంపెనీల్లో ఉద్యోగాలతో పాటు సొంత వ్యాపారాలు నిర్వహించుకునేందుకు బ్యాంకు రుణాలు తీసుకునేందుకు ఉపయోగ పడుతున్నాయని అన్నారు. ఐదు కోర్సులకు కలిపి దాదాపు 400 మంది శిక్షణ తీసుకుంటారని 40 మంది ఒక గ్రూప్, మరో 40 మంది ఒక గ్రూప్ గా ఏర్పాటు చేసి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని సెట్విన్ కో ఆర్డినేటర్ విజయ్ కుమార్ అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రాజు, లత, చైతన్య చౌహాన్, విజయ్ కుమార్, రమేష్, మాజీ ఎంపీపీ నిత్యానందం, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాలిక్ షాకిర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మీనాజ్, సర్ఫరాజ్, జావేద్, రఘు గౌడ్, బాలు, ఉమా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఈరోజు శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని ఆర్యవైశ్య మహిళలు భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రత నోమును నిర్వహించారు. మహిళలచే ఆలయ పురోహితులు ప్రవీణ్ కుమార్ శర్మ వ్రతకల్పాన్ని నిర్వహింప చేశారు. ఆలయాన్ని సర్వాంగ సుందర శోభితంగా అలంకరించి, మహిళలు సాంప్రదాయ వస్త్రధారణతో నాయన మనోహర శోభితంగా వ్రతాన్ని నిర్వహించడం వల్ల ఆలయంలో పండుగ శోభ సంతరించుకుంది. ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో మహిళలు భర్త ఆరోగ్యంగా ఉండాలని, ఇంటిల్లిపాది సౌఖ్యంగా ఉండాలని, ఎలాంటి అనారోగ్యాలకు గురికాకుండా అమ్మవారు చల్లగా చూడాలని, ఐశ్వర్య అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని మొక్కుకున్నామని మహిళలు తెలిపారు. అనంతరం ఆలయ పురోహితులు మహిళలకు, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వచనాలు అందజేశారు. మహిళలు పరస్పరం తాంబూలాలు ప్రసాదాలు పంచుకున్నారు. చిన్నపిల్లలు ఈ పూజా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# వాసవి మాతకు 102 కేజీల పసుపుతో అభిషేకం



**మక్తల్ మేజర్‌న్యూస్:** పట్టణకేంద్రంలో వెలిసిన కన్యకా పరమేశ్వరి ఆలయంలో శ్రావణమాస రెండవ శుక్రవారం పురస్కరించుకొని వాసవి మాతకు 102 కేజీల పసుపుతో అభిషేకం నిర్వహించినట్లు ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు మనసాని సరళ తెలిపారు.ఆలయంలో పెద్ద ఎత్తున ఆర్యవైశ్య మహిళామణులు పాల్గొని కుంకుమార్చన నిర్వహించారు.అనంతరం అమ్మవారికి మహా మంగళహారతి చేపట్టి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా అధ్యక్షురాలు మనసాని సరళ మాట్లాడుతూ.. శ్రావణమాసం మొదటి శుక్రవారం లక్ష పుష్పార్చన చేశామని, రెండవ శుక్రవారం సందర్భంగా 102 కేజీల పసుపుతో అభిషేకం చేపట్టామని. ఇక రాబోయే మూడవ శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతం ఉంటుందని,నాలుగవ శుక్రవారం 102 కేజీల కుంకుమతో అభిషేకం, ఐదవ శుక్రవారం ముత్యాలతో అమ్మవారి కి అభిషేకం ఉంటుందని, ఆయా కార్యక్రమాలకు పెద్ద ఎత్తున మహిళలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా సంఘం సెక్రటరీ వడ్వాట్ సుజాత, కోశాధికారి శిరీష, సభ్యులు కట్ట ఉషారాణి, కొత్త మీరాబాయి, బోరిశెట్టి పద్మ, కల్వల ప్రసన్న, సృజన, ప్రత్యూష, లంకాల సుజాత, ఇతర మహిళా సభ్యులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం
2 ఆగష్టు 2025

## జూనియర్ కళాశాలలో అడ్మిషన్ల గడువు పెంపు

### - ప్రిన్సిపల్ భగవేని నరసింహులు



**కోడేరు, మేజర్‌న్యూస్:** మండలకేంద్రంలోని జూనియర్ కళాశాలలో అడ్మిషన్ల గడువు పెంచినట్లు కోడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ భగవేని నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ కళాశాలలో రెండవ విడత అడ్మిషన్ల గడువును ఈనెల 20వ తేదీ వరకు పొడిగించినట్లు ఆయన తెలిపారు. పదవ తరగతి పాసైన విద్యార్థులు, అదేవిధంగా ఇంటర్ డ్రాప్ అవుట్ అయిన విద్యార్థులు కూడా మళ్లీ ప్రవేశం పొందేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## పేరూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణి చేసిన పూర్వ విద్యార్థులు



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** మహబూబ్నగర్ జిల్లా కౌకుంట్ల మండల పరిధిలోని పేరూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు శుక్రవారం విద్యార్థులకు 60 వేలు విలువగల క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు. 1979- 80 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు వీరేష్, జలంధర్,లక్ష్మణ్ లు తాము చిన్ననాడు చదువుకున్న పాఠశాలలో ప్రస్తుత విద్యార్థులు సరైన క్రీడ సామాగ్రి లేక క్రీడలకు దూరంగా ఉంటున్నారన్న విషయం ప్రధానోపాధ్యాయురాలు పద్మ ద్వారా తెలుసుకొని విద్యార్థులకు క్రీడా సామాగ్రులు, క్రికెట్ కిట్స్, క్యారం బోర్డ్స్, చెస్ బోర్డ్స్, వాలీబాల్స్, రింగ్ బాల్స్, క్రీడాకారులకు డ్రెస్ మెటీరియల్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఎంత అవసరమనీ క్రీడలు మానసిక శారీరక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. తాము చదువుకున్న రోజుల్లో క్రీడలకు అధిక ప్రాధాన్యత ఉండేదని నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు క్రీడలకు దూరంగా ఉంటూ పుస్తకాలకు దగ్గరగా ఉంటున్నారని పేర్కొన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందం పూర్వ విద్యార్థులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ,ఉపాధ్యాయ బృందం గ్రామ పూర్వ విద్యార్థులు జిల్లా సగర సంగం ఉపాధ్యక్షుడు ఆర్ సి శ్రీనివాస్ సాగర్,ఆర్ సురేష్, విజయ్ కుమార్,పి రాజగోపాల్ రెడ్డి,ఎం నాగిరెడ్డి,ఎం చంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అధ్వానంగా మారిన బీటీ రోడ్డు



**కేటిదొడ్డి మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మైలగడ్డ స్టేజి నుంచి రంగాపురం, బసాపురం, ఆలూరు, గట్టు మండలానికి వెళ్లే బీటీ రోడ్డు గుంతలు ఏర్పడి అద్వానంగా మారింది. రోడ్డు చాలాచోట్ల కోతకు గురై ప్రమాదకరంగా ఉంది. చాలా రోజుల నుండి ఈ గుంతలు పడిన రోడ్డుపై ప్రయాణం చేస్తూ ఇబ్బందులు పడుతున్నామని ప్రయాణికులు తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతు పనులు చేపట్టాలని ప్రయాణికులు కోరారు.

## మానవత్వం చాటిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్.కిషోర్



**ఐజ మేజర్ న్యూస్ :** గద్వాల్‌లోని తన పర్యటన ముగించుకొని అలంపూర్ వస్తుండగా ఎర్రవల్లికి వెళ్లే మార్గంలో గుర్తుతెలియని వ్యక్తి బైక్‌పై వెళ్ళే క్రమంలో కారు బైక్ ఢీకొన్న విషయాన్ని గమనించిన జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్.కిషోర్ తన వాహనాన్ని దిగి తలకు గాయం కావడంతో రక్తం రాకుండగా బట్ట కట్టి తనతో మాట్లాడి అంబులెన్స్ లో ఎక్కించి హాస్పిటల్ కు పంపడం జరిగింది . ఎవరైనా రోడ్డు ప్రమాదంలో గాయపడితే సాటి మనుషులు చూసి సహాయం చేయాలని అన్నారు.

## కాలుష్య రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- వంద శాతం ఆస్తి పన్ను వసూలు చేయాలి
- వాటర్ ట్యాంకుల నిర్మాణాలు వేగవంతం చేయాలి
- వ్యాపారస్తులకు ట్రేడ్ లైసెన్సులు తప్పనిసరి ఇవ్వాలి
- మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ జెయింట్ డైరెక్టర్ బి, సంధ్య







**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కాలుష్య రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ జెయింట్ డైరెక్టర్ బి,సంధ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వందరోజుల ప్రణాళికలో భాగంగా శుక్రవారం కల్వకుర్తి పట్టణం లో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమా లను మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా దేవరకొండ రోడ్డులో గల మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల బాలికల కళాశాలను ఆమె సందర్శించారు, కళాశాలలో ఏర్పాటుచేసిన వనమహో త్సవంలో కమిషనర్, కళాశాల ప్రిన్సిపల్ యామినితో కలిసి మొక్కలు నాటా రు. అదేవిధంగా ఎస్సే రైటింగ్ కాంపిటీషన్ లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు, అనంతరం పట్టణ పరిధిలో నిర్మాణం జరుగుతున్న వాటర్ ట్యాంకులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని సూచించారు, అదేవిధంగా డి ఆర్ సి సి సెంటర్ ను సందర్శించి తడి చెత్త, పొడి చెత్త లను వేరు చేసే విధానం, తడి చెత్తతో కంపోస్టింగ్ చేసే విధానంపై పలు సూచనలు చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో అధికారులు, సిబ్బందితో, ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ఆమె మాట్లాడారు. బకాయి ఆస్తి పనులు వందశాతం వసూలు చేయాలని సూచించారు, వ్యాపార సముదాయాలకు ట్రెడ్ లైసెన్సులు తప్పనిసరిగా ఇవ్వాలని ఆమె పేర్కొన్నారు, పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు, పట్టణాన్ని సుందరీకరణ చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆమె సూచించారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ షబ్బీర్ అహ్మద్, మేనేజర్ రాజకుమారి నోరి, సానిటరీ ఇన్స్పెక్టర్ రంగన్న, ఎంజిపి కళాశాల ప్రిన్సిపల్ యామిని, మహిళా సంఘాల సభ్యులు, వార్డు ఆఫీసర్లు, పుర సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఉపముఖ్యమంత్రికి బిజెపి ప్రశ్నలు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్

- ట్రాన్స్ఫార్మర్ పంపిణీలో రాజకీయ అడ్డంకులు ఏమిటి
- ఇందిరమ్మ ఇళ్లపై ప్రధాని పేరు ఎందుకు లేదు
- ఎన్నికల్లో ఇచ్చిన మాయ హామీలు అమలు ఎప్పటికీ
- ఇకనుండి ప్రభుత్వాన్ని ప్రజల ప్రక్షాణా ప్రశ్నిస్తూనే ఉంటాం బిజెపి మండల అధ్యక్షుడు దేశమోని పరుశరాములు



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** కొల్లాపూర్ నియోజక వర్గం లో తెలంగాణ రాష్ట్ర ఉపము ఖ్యమంత్రి బట్టి విక్రమార్క పర్యటిస్తున్న సందర్భంగా పెద్దకొత్తపల్లి మండల బిజెపి నాయకులు మండల అధ్యక్షుడు దేశమని పరుశరాముడు ఆధ్వర్యంలో సమావేశమై మండల సమస్యలను ప్రశ్నలుగా సంధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ ట్రాన్స్ఫార్మర్లను రైతులకు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. డీడీలు చెల్లించి ఎన్నో రోజులు గడుస్తున్న మంత్రి చేతులు మీదుగా ఇవ్వాలన్న రాజకీయ ఉద్దేశంతో పంపిణీ నిలిపివేయడం ఎంతవరకు సమంజసమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కాంగ్రెస్ నాయకులకు సమ్మతమేనా అని నిలదీశారు. వరి నాట్లు వేసిన తర్వాత ట్రాన్స్ఫార్మర్ వస్తే రైతులకు ఎలా ఉపయోగమో చెప్పాలన్నారు. కళ్యాణ లక్ష్మి పథకాన్ని సీఎం కార్యక్రమంగా మార్చడమేనా అంటూ ఎద్దేవా చేశారు. అభివృద్ధి కార్యక్రమాల్లో భాగమైన కళ్యాణ లక్ష్మి పథకాన్ని మంత్రిగారి అష్టాక్షర కార్యక్రమంలో మార్చి, లబ్ధిదారులను ఎమ్మార్వో ఆఫీసులో చుట్టూ తిప్పడం ఏంటని ఆవేదన వ్యక్తం చేశారు. రేషన్ కార్డులో అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. మీ సేవలో దరఖాస్తు చేసి ఆన్లైన్లో అప్రూవ్ అయిన రేషన్ కార్డులను కేవలం నాయకుల చేతుల మీదుగా ఇవ్వాలని ఉద్దేశంతో ఆలస్యం చేయడం ఏమిటని ఆలస్యాన్ని ప్రజలు గమనించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్లలో ప్రధాని ఆవాస్ పేరు ఎందుకు లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ పథకంలో కేంద్ర ప్రభుత్వాన్ని నుంచి రూ. 1,33,000 మంజూరు అవుతున్న పథకంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన అని ప్రస్తావించకపోవడం ఏంటని ప్రభుత్వాన్ని సూటిగా నిలదీశారు. ఇందిరమ్మ ఇళ్లలో కేంద్రం వాటా ఉన్న ఎందుకు దాచి పెడుతున్నారు ఉపముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల మాయ ప్రణాళికలు ఆరు హామీల సంగతి ఏంటని ప్రజలకు సమాధానం చెప్పాలని పేర్కొన్నారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల సొమ్మును ఖర్చు చేస్తున్న ప్రభుత్వానికి ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు హామీలు ఎప్పుడు అమలు అవుతాయో చెప్పాలని బిజెపి ప్రశ్నిస్తుందని తెలిపారు. ప్రజలే మా బలం వారి వానికి మద్దతుగా నిలుస్తామని ఇకముందు కూడా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఎర్ర జెండా పేదలకు అండ

- స్థానిక సంస్థలలో బరిలో నిలిచి సత్తా చాటాలి.
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఎర్ర జెండా పేదలకు అండ అని, పేదల బతుకులు మారాలంటే ఎర్రకోటపై ఎర్రజెండా ఎగరాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి లు అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన సిపిఐ మూడవ మహాసభలకు వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అంతకుముందు కల్వకుర్తి పట్టణంలోని గచ్చుబాయి నుండి మార్కెట్ యార్డ్ వరకు భారీ ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన మహాసభలో వారు మాట్లాడుతూ సిపిఐ పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ, ఒక చరిత్ర ఉన్న పార్టీ సిపిఐ పార్టీ అని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు, ప్రజా ఉద్యమంలో ఎర్రజెండా అలుపెరగని పోరాటం చేసిందని వారు అన్నారు, పేదలకు ఎర్రజెండా చల్లని నీడ లాంటిది అన్నారు, పోరాటాలు త్యాగాలు ప్రజల కోసం కొట్లాడి కేసులలో ఉన్న నాయకులు సిపిఐ పార్టీ నాయకులేనని వారు అన్నారు. కమ్యూనిస్టు పార్టీ అంటే దేశ ప్రజల కోసం పనిచేస్తుందన్నారు. దేశంలో మహిళా సంఘాలు దళితుల సంక్షేమం సబండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పోరాడింది సిపిఐ అని వారు అన్నారు. కమ్యూనిస్టుల ప్రతిపాదనలతోనే రాజ్యాంగంలో అనేక చట్టాలు పొందుపరిచారని కమ్యూనిస్టులు లేకపోతే పేదలకు ఏ చట్టం లేదని గుర్తు చేశారు. సమాజానికి మార్గం చూపించే ఏకైక పార్టీ సిపిఐ అన్నారు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆయా పార్టీలు చెప్పే మాటలు నమ్మి మోసపోవద్దని, సిపిఐ పార్టీ నుండి ప్రతి గ్రామం నుండి బరిలో నిలవాలని పిలుపునిచ్చారు, గ్రామ స్థాయి నుండి సిపిఐ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలన్నారు, ఎర్ర జెండా పేదలకు అండ అన్న సంగతి ప్రజలు మరువవద్దని ఎర్రజెండాతోనే ప్రజల జీవితాలు మారుతాయన్నారు, మహాసభలో ఆటపాటలతో కళాకారులు అందరిని అలరించారు, ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆనంద్, వార్ల వెంకటయ్య, భరత్, విజయుడు, విజయ రామారావు, కేశవులు, ఫయాజ్, పరశురాములు, ఏసయ్య, హుస్సేనయ్య, ఇందిరమ్మ, శ్రీనివాసులు, శివశంకర్, ఆయా మండలాల కార్యదర్శిలు, అనుబంధ సంస్థల నాయకులు, తదితరులు ఉన్నారు.

## క్రీడలలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి : డిఈఓ ప్రవీణ్ కుమార్



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** 2025-26 విద్యా సంవత్సరానికి గాను 69వ పాఠశాలల క్రీడలను నిర్వహించడానికి మహబూబ్నగర్ జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సర్వసభ్య సమావేశాన్ని శుక్రవారం ఇండోర్ స్టేడియంలో క్రీడా సమైక్య కార్యదర్శి డాక్టర్ శారదాబాయి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, కేజీబీవీ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు 150 మంది వరకు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ ఈవిద్యాసంవత్సరం క్రీడల ఎంపికలను పారదర్శకంగా నిర్వహించడం విద్యార్థులలో క్రమశిక్షణ పెంపొందించడం విద్యార్థులకు మంచి శిక్షణ ఇవ్వడం ద్వారా రాష్ట్రస్థాయి క్రీడలలో పాలమూరు జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని కోరారు. సమావేశంలో వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం నాయకులు వడేన్న, నిరంజన్, నిరంజన్ రావు, కృష్ణ గౌడ్, మాజీ కార్యదర్శులు శ్రీ రమేష్ బాబు, రామ్ కళ్యాణ్ జి సీనియర్, రాజవర్ధన్ రెడ్డి, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు బాలరాజు, ఉమాదేవి, భాను కిరణ్, సోహెల్, జియావుద్దీన్, శంకర్ పాల్గొన్నారు.

## పీర్ల గుట్ట ఒకటవ అంగన్వాడి సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాలు



**వనపర్తి టౌన్ మేజర్‌న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలో పీర్ల గుట్ట ఒకటవ అంగన్వాడీ సెంటర్‌లో తల్లి పాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జ్యోతి మాట్లాడుతు తల్లి పాలు శిశు వుకు అవసరమైన అన్ని పోషకాలను అందిస్తాయి మరియు వారి ఎదుగుదలకు ఎంతో సహాయపడుతాయి మరియు తల్లి పాల ద్వారా రోగానిరోధక శక్తిపెరిగి, శిశువులు వివిధ వ్యాదుల నుంచి రాక్షశించబడుతారు అన్నారు. అలాగే చిన్నారులచే అన్నప్రాసనము చేయించారు. సూపెర్వాజర్ జ్యోతి, అంగన్వాడీ టీచర్స్ రామచంద్రమ్మ, సులోచన, కృష్ణవేణి ఆయమ్మ ఉమాబాయ్ చిన్నారుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## భూ బాధితులకు చెక్కుల పంపిణీ



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకం లో బాగంగా భూములు కోల్పోతున్న దామర గిద్ద మండల పరిధిలోని లింగారెడ్డి పల్లి గ్రామస్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వారి భూములను ప్రభుత్వానికి అప్పుజెప్పి శుక్రవారం తమ చెక్కు లను తీసుకోవడం జరిగిందని ఆర్డీవో రామచంద్రనాయక్ తెలిపారు. లింగారెడ్డిపల్లిలో 1.33 ఎకరా లలో 11 మంది రైతులకు రూ. 26,27,364 లక్షల రూపాయలు విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల ఈ ప్రాంత రైతుల కళ అయిన ఈ ప్రాజెక్ట్ కింద మా భూములు కోల్పోయిన వేల మంది రైతు లకు లబ్ధి చేకూరుతుంది కాబట్టి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మా భూములు ప్రభుత్వానికి అప్పుజెప్పడం జరిగిందని ,అలాగే ఇంత త్వరగా చెక్కులు ఇప్పించి నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణిక రెడ్డి కి, నియోజకవర్గ ఇంచార్జి కుంభం శివ కుమార్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణ పేట మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివ శివరెడ్డి , మండల అధ్యక్షుడు బాల్ రెడ్డి ,ఈదప్ప అలాగే శ్రీనివాస్ ఎమ్మెల్యేవ్యక్తిగత సహాయకులు మరియు నారాయణ పేట యువ జన కాంగ్రెస్ నాయకులు వినోద్ కుమార్ ,రంజిత్ కమ్మరి శ్రీనివాస్ ,మోయిన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మంత్రులు ఫోటోలకు ఫోజులు

- భక్తులకు ప్రసాద్ భవనం ఉన్నది అని తెలియదు
- అందరికీ తెలిసేలా సూచిక బోర్డును ఏర్పాటు చేయాలి
- బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు







**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** అలంపూర్ పట్టణం నందు ప్రసాద్ భవనం లోఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రసాద్ స్కీమ్ ద్వారా జోగులాంబ ఆలయానికి వచ్చు భక్తుల సౌకర్యం కొరకు నిర్మింపబడిన వసతి గృహాలు మరియు రాష్ట్ర ప్రభుత్వం వినియోగించుకోకపోవడం లేదని అన్నారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 2021 నందు 80 కోట్లు రూపాయలు అలంపూర్ కి కేటాయించగా సరిగా ఉపయోగించుకోకుండా కేవలం ఇక్కడి ప్రజా ప్రతినిధులు 36 కోట్ల 72 లక్షలు మాత్రమే వినియోగించుకోవడం జరిగింది, పైగా కట్టించి ఇచ్చిన వసతిగృహాలను వినియోగించుకోవడం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రసాద్ స్కీమ్ ద్వారా జోగులాంబ ఆలయానికి వచ్చు భక్తుల సౌకర్యం కొరకు నిర్మింపబడిన వసతి గృహాలు, కళ్యాణ మండపాలు,వసతి గృహాలు ఆడిటోరియలాను నిర్మించ బడినది. రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నిధులు కేటాయించగా పోగ భక్తుల అసౌకర్యాలకు గురిచేస్తుందని అన్నారు అలంపూర్ ఆలయాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు అలంపూర్ కి కేటాయించగా సరిగ్గ ఉపయోగించుకోకుండా కేవలం కాంగ్రెస్ పార్టీ మంత్రులు ఫోటోలకు ఫోజులిస్తున్నారని ఎద్దేవ చేశారు. దేశ వ్యాప్తంగా వివిధ ప్రాంతాలనుండి జోగులాంబ దేవాలయానికి వచ్చే భక్తులకు అసలు ప్రసాద్ భవనం ఉన్నది అని కూడా తెలియడం లేదని అందరికి తెలిసేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. భక్తుల కొరకు ఎలక్ట్రికల్ వాహనాలను ఏర్పాటు చేయవలసింది గా మరియు భక్తులకు కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం తాగునీటి వసతి బస్సులు ఏర్పాటు చేయాలని అన్నారు. వికలాంగులకు బ్యాటరీ వాహనాలు ఏర్పాటు చేయాలని అలాగే మునిసిపల్ అధికారాలు సత్రానికి వెళ్లే రహదారి అపరిశుభ్రంగా ఉన్నదని ఎప్పటికప్పుడు శానిటేషన్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కంటెస్టెంట్ అభ్యర్థి రాజగోపాల్ , బీజేవైఎం ఉప అధ్యక్షులు రాజశేఖర్ శర్మ ,బిజెపి సీనియర్ నాయకుడు నాగేశ్వర్ రెడ్డి,అలంపూర్ పట్టణ అధ్యక్షుడు శరత్, మండలం బీజేపీ అధ్యక్షులు ఈశ్వర్, జిల్లా కన్సిల్ నెంబర్ రంగస్వామి మరియు అలంపూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి నరేష్, మాజీ మండల అధ్యక్షుడు నాగ మద్దిలేటి,ప్రధాన కార్యదర్శి మహేష్ కార్యదర్శి పరుశురాం, మొదలగున వారు పాల్గొనడం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



**దేవరకద్ర మేజర్‌న్యూస్:** దేవరకద్ర మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి .అధ్యక్షతన దేవరకద్ర మండల సమన్వయ కమిటీ సమావేశము. ఏర్పాటు చేస్తున్నామని ప్రతి గ్రామంలోని నిర్వహిస్తున్నామని దేవర్ కద్ర .మండల పార్టీ అధ్యక్షులు అన్నారు. బస్వాయిపల్లి .లక్ష్మిపల్లి .5 జీనుగారాల గ్రామలలో నిర్వహించడం జరిగింది. మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి .మాట్లాడుతూ బస్వాయిపల్లి.లక్ష్మిపల్లి .జీనుగారాల గ్రామాలలో సమన్వయంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఘన విజయంతో గెలిపించుటకు ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో దేవరకద్ర మండల సమన్వయ కమిటీ సభ్యులు హనుమంత్ రెడ్డి కోన రాజశేఖర్ .శ్రీకాంత్ రెడ్డి .సురేందర్ రెడ్డి. చంద్రమౌళి కుమ్మరి రాంబాబు ఉసెనప్ప . సత్యనారాయణ జాఫర్ గారు, పూర్ణిత జైపాల్ రెడ్డి బస్వాయిపల్లి గ్రామ అధ్యక్షులు విక్రవర్ధన్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి, రాజల్, బుచ్చిరెడ్డి గోవర్ధన్, శివకుమార్ ఫక్రుద్దీన్, లక్ష్మీనారాయణ, సాయిలు, శ్రీహరి, శంకర్, సురేష్,బోయ నాగరాజు,ఖాదర్, %స% సాయిలు .కుర్వ వెంకటయ్య, శ్రీశైలం, పోషంపాడ్ బుచ్చన్న, కర్రే సాయిలు, కుమ్మరి నర్సింహా, బోయ అంజి,కుర్వ యాదయ్య,చల్ల వెంకటేష్, బోయ మన్యంకొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. లక్ష్మిపల్లి గ్రామ అధ్యక్షుడు బోయ రాములు, %బూ% వెంకటేశ్వర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, ఆంజనేయులు యాదవ్, రాజు గౌడ్, నరేష్ కుమార్ రెడ్డి, మొసలి భాస్కర్ రెడ్డి, రంగారెడ్డి, వెంకటేష్, చెన్నకేశవులు గౌడ్, మాడమోని చెన్నయ్య, నాగేశ్వర్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. జీనుగారాల గ్రామ అధ్యక్షుడు యాదగిరి రెడ్డి, నరహరి, కేసీసి సాయిలు, సుదర్శన్ గౌడ్, నాగరాజు, జి. నాగరాజు, రామశర్మ, జనార్దన్ గౌడ్, యుగేందర్ గౌడ్, రాజేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ. గంగా భవాని ఆలయంలో ఆభరణాల చోరీ.. కేసు నమోదు



**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** శ్రీ గంగా భవాని ఆలయంలో వెండి ,బంగారు ఆభరణాలు చోరీ జరిగిన సంఘటన శుక్రవారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఎస్సై రామ్ లాల్ నాయక్ తెలిపిన వివరాలు ప్రకారం మండల కేంద్రంలోని శ్రీ గంగాభవాని ఆలయంలో గర్భగుడి ఇనుప తలుపులకు వేసిన తాలాన్ని విరగొట్టి గుర్తుతెలియ వ్యక్తులు అమ్మవారి అలంకరించే బంగారు ఆభరణాలైన ముక్కెర, గొలుసు, పుస్తెలతాడు కలిపి 10 గ్రాములు దీని విలువ రూ. 80 వేలు, వెండి ఆభరణాలైన ముఖం, రెండు హస్తాలు, ముక్కెర, గొలుసు, వడ్డానం, కిరీటం మొత్తం కలిపి 1.5 కిలోలు దీని విలువ రూ 1.20 లక్షలు విలువచేసే వెండి, బంగారు ఆభరణాలను దోచుకెళ్ళారని ఎస్ఐ తెలిపారు. ప్రతిరోజు లాగే ఆలయాన్ని శుభ్రం చేసే నీరెంటీ కల్పన శుక్రవారం తెల్లవారుజామున గుడిలోకి వెళ్ళగా గర్భగుడి తలుపులకు వేసిన తాళం విరగొట్టి ఉండడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారని ఎస్ఐ తెలిపారు . ఆలయంలో చోరీ జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి ఈ సంఘటనపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాలలోని స్థానిక దేవాలయాల్లో దేవస్థాన కమిటీ సభ్యులు ఆలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ సూచించారు. తరచుగా ఇలాంటి ఘటనలు మండలంలో జరుగుతున్నాయని ఆయా గ్రామాల్లోని ప్రధాన వీధులలో పోలీస్ శాఖ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. దొంగతనాలు, యువత చేసే అల్లర్లు ను అరికట్టేందుకు సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయి. కావున ఆయా గ్రామాలలో ప్రధాన వీధుల్లో దేవాలయాలు, ప్రార్థన మందిరాల ముందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని మండల ప్రజలు పోలీస్ శాఖను కోరుతున్నారు. మద్దూర్ గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామివారి వెండి కన్నులు కోరమీసాలు గుర్తుతెలియని వ్యక్తులు దోచుకెళ్లారని గ్రామస్తులు తెలిపారు. రాత్రి వేళల్లో పోలీసులు పెట్రోలింగ్ చేయాలని కోరుతున్నారు.

## పేట జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు : జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయ ణపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల రోజుల పాటు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్, ఆగస్టు నెల 31 వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమ తులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమ్మిగుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించ డానికి సన్నాహాలు చేయరా దని తెలిపారు. అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసర మైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసుల ను నమోదు చేయబడతా యని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించి నట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధం లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమ తులు తీసుకోవాలని ఎస్పి తెలిపారు.

## పెండింగులో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలి

**- కలెక్టర్ కార్యాలయం ముందు ఏబీవీపీ నాయకుల నిరసన**



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ రాక ప్రైవేటు కళాశాల యజమాన్యుల వల్ల విద్యార్థులు అనేక రకాలుగా సమస్యలు ఎదుర్కొంటున్నారని వెంటనే బకాయిలు చెల్లించాలని అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) నాయకులు డిమాండ్ చేస్తూ ఆందోళనకు దిగారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ మరియు ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ...రాష్ట్రంలో గత కొన్ని సంవత్సరాలుగా స్కాలర్ షిప్ అలాగే ఫీజు రియంబర్స్మెంట్ రాని కారణంగా కళాశాలలో యజమాన్యుల వల్ల విద్యార్థులు ఎన్నో ఇబ్బందులతో సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కొన్నిచోట్ల ప్రైవేటు కళాశాల యజమాన్యులు పెట్టిన ఇబ్బందుల వల్ల విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఈ ఘటనలు పునరావృతం కాకుండా వెంటనే స్కాలర్ షిప్ ఫీజు రియంబర్స్ మెంట్ ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే తెలంగాణలో ఉన్న విద్యార్థులంతా పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర ఉపాధ్యక్షులు నరేష్ పటేల్, జిల్లా కార్యదర్శి నరేష్,మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ కళాశాల అధ్యక్షుడు గుండిమి రఘువంశి, ఉపాధ్యక్షుడు తేజ,కార్యదర్శి నితిన్, సోషల్ మీడియా ఇన్చార్జి సురేష్,నరేంద్ర,వీరేష్,వర్మ,గాయత్రి,ఈశ్వరి, రాజేశ్వరి,అనిత,వైష్ణవి,నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి షిటీమ్ పోలీసులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** విద్యార్థులు అపరిచితులతో అప్రమత్తంగా ఉండాలని షి పోలీసులు సూచించారు.జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు శుక్రవారం నారాయ ణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బొమ్మన్ పాడు పాఠశాలలో షి టీమ్ పోలీసు లు విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ర్యాగింగ్ ఈవ్ టీజింగ్, చదువుపై శ్రద్ధ, గోల్ సెట్టింగ్, క్రమశిక్షణ, టైం మేనేజ్మెంట్, అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మొదలగు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం పోలీసులు బాలరాజు, కవిత, జ్యోతి లు మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై దృష్టి సారించి బాగా చదువుకో వాలని, చిన్నప్పటినుండి ఒక గోల్ ఏర్పాటు చేసుకొని దానికి అనుగుణంగానే కష్టపడి బాగా చదవాలని క్లాసులో విద్యార్థుల మధ్య చదువులో పోటీ తత్యం కలిగి ఉండాలని, మంచి క్రమశిక్షణ కలిగి ఉండాలని సూచించా రు. ఎవరైనా విద్యార్థినీలను వేధిస్తే షి టీమ్ నెంబర్. 87126 70398 ఫోన్ చేసి ధైర్యంగా తెలపాలని చెప్పా రు. విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇంటి నుండి స్కూ ల్ కి వచ్చే పోయే సమయం లో ఎవరైనా వేధించిన, ఎవరి పైన అయినా అనుమానం ఉంటే వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని అలా గే సైబర్ నేరాల పట్ల అప్రమ త్తంగా ఉండాలని సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కాల్ చేసి పోలీసు లకు సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీం పోలీసులు జ్యోతి, కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు.

## పాఠశాలలు, హాస్టల్స్ నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం చేసిన చర్యలు తప్పవు జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్




**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** గురుకులాలు, సంక్షేమ శాఖల వసతి గృహాల విద్యార్థుల పట్ల నిర్లక్ష్యానికీ తావులేదని, ఉండవల్లి జ్యోతిబాపూలే బిసి బాలుర గురుకుల పాఠశాలలో జరిగిన సంఘటన పునరావృతం కాకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. ఐడీఓసీ సమావేశం హాల్‌లో రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టల్స్ నిర్వహణపై జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. పాఠశాలలు, హాస్టల్స్ నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం చేసిన తగిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఇటీవల ఒక పాఠశాలలో జరిగిన ఘటనపై డిప్యూటీ వార్డెన్, సూపర్వైజర్‌లను సస్పెండ్ చేసిన విషయాన్ని గుర్తుచేశారు. నిర్లక్ష్యం వహించిన ఇతర సంబంధిత అధికారులకు కూడా మెమోలు జారీ చేశామని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంక్షేమం కోసం మండల స్థాయి అధికారులు పరస్పరం సమన్వయంతో పనిచేయాలని అన్నారు. అన్ని మండలాలకు జిల్లా స్థాయి స్పెషల్ అధికారులను నియమించడం జరిగిందని, ప్రతి నెలా కనీసం రెండు సార్లు పాఠశాలలు సందర్శించి అక్కడి విద్యా భద్రతా,మౌలిక వసతులైన త్రాగునీరు, మరుగుదొడ్లు, ఇతర అవసరాలను సమీక్షించాలని సూచించారు. తహసీల్దారులు, ఎంపీడీవోలు తమ పరిధిలోని వసతి గృహాలలో తనిఖీలు నిర్వహిస్తూ అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు వెంటనే స్పందించాలన్నారు. విద్యార్థులకు ప్రతిరోజూ మెనూ ప్రకారం నాణ్యమైన పోషకాహారంతో కూడిన భోజనం తప్పనిసరిగా అందించాలని, ప్రతి పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆహార కమిటీ పర్యవేక్షణలో,ప్రతి రోజు భోజన నాణ్యతను పరిశీలించి, ఇద్దరు విద్యార్థుల సంతకాలతో రికార్డులు నిర్వహించాల్సిందిగా ఆదేశించారు. మెనూలో పేర్కొన్న ఆహార పదార్థాలలో ఏదైనా లోపం ఉంటే సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. స్కూళ్లను లేదా హాస్టల్స్‌ను సందర్శించే సమయంలో తాగునీరు, మరుగుదొడ్లు, పరిసరాల పరిశుభ్రత, స్టోర్ రూమ్, కిచెన్ వంటి కీలక మౌలిక వసతుల పరిస్థితిని తప్పనిసరిగా పరిశీలించాలని, నాణ్యతలేని పురుగుల బియ్యం ఉంటే వెంటనే మార్చుకోవాలని సూచించారు. వసతి గృహాలలో ఏదైనా సమస్యలు తలెత్తితే వెంటనే తహసిల్దార్, ఎంపీడీఓ, పోలీస్ అధికారులకు తెలియపరచాలని, తహసిల్దార్ మండల స్థాయి మెజిస్ట్రేట్ కాబట్టి వెంటనే స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. ఏమైనా తీవ్ర సమస్యలు తలెత్తితే ఇట్టి విషయాన్ని వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలు, హాస్టల్స్ ప్రాంగణాలలో అనధికార వ్యక్తుల ప్రవేశాన్ని పూర్తిగా నిషేధించాలని, ముఖ్యంగా బాలికల హాస్టల్స్ విషయంలో మరింత నిఘా పెట్టాలన్నారు. జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు మాట్లాడుతూ, జిల్లాలో ఎలాంటి సంఘటన జరిగినా పోలీసు శాఖ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని, వసతి గృహాల ప్రతి విషయం పట్ల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అధికారుల నిర్లక్ష్యం, ఇతర వ్యక్తుల ప్రమేయం వల్ల విద్యార్థులు రోడ్లపైకి రావడం జరిగింది అన్నారు. పాఠశాలలు, వసతి గృహాలలో అనధికార వ్యక్తులు, ముఖ్యంగా మహిళల హాస్టలో ప్రవేశించకుండా కఠిన నిబంధనలు పాటించాలన్నారు. విద్యా వ్యవస్థలో బయటి వారికి అనుమతించకూడదనివసతి గృహాల విద్యార్థుల హక్కులకు భంగం కలిగించే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. అలాగే పాఠశాలల ఆవరణలో స్థానికులు రాత్రిపూట మద్యం త్రాగడం వంటి చర్యలు పాల్పడే వారిపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల స్థాయిలో అధికారులు, పోలీసు విభాగం పరస్పరం సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పోలీసు శాఖ జిల్లా యంత్రాంగానికి పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు,ఆర్డీఓ అలివేలు, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడిఓలు, స్పెషల్ ఆఫీసర్స్, విద్యా శాఖ అధికారులు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల ప్రిన్సిపాళు మరియు ఇతర ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపురం మండలంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఎరువుల దుకాణాలను తనిఖీ చేయడం జరిగింది. ముఖ్యంగా మండల కేంద్రంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాములో కలెక్టర్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎరువుల విషయంలో ఎలాంటి సమస్యలు కలగనివ్వొద్దని, నాణ్యమైన ఎరువులను రైతులకు అందించాలని వారికి తెలియజేశారు. రోజువారీగా అమ్మిన సరుకులను వెంటనే రిజిస్టర్‌లో పొందుపరచాలని తెలియజేశారు. ఈపాస్ మిషన్‌లో రైతుల ఆధార్‌కార్డు నెంబర్‌ని తప్పనిసరిగా పొందుపరిచి ఎరువులను అందించాలని అన్నారు. గోదాం లో ఉన్నటువంటి సరుకులను గోదాం ముందు రైతులకు కనబడేలా తెల్లబోర్డులో రాసి ఉంచాలని సిబ్బందికి తెలియజేశారు. ఒక ఆధార్ కార్డు పై రెండు కంటే ఎక్కువ యూరియా బస్తాలను ఇవ్వకూడదని, 45 కేజీల యూరియా బస్తాని రూ. 266 కే రైతులకు అందజేయాలని వారు అన్నారు. గోదాంలో గల యూరియా, డిఎపి నిలువలను ఆన్లైన్లో గల నిలువలతో సరిపోల్చి చూశారు. వనపర్తి జిల్లాలో ఖరీఫ్ పంటలకు సరిపడే నిరువు బస్తాల నిలువలు ఉన్నాయని ఈ విషయంపై రైతులు ఆందోళన చెందవద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటుగా మండల వ్యవసాయ అధికారి హైమావతి, సిఇఓ శివ కుమార్, సురేష్,రాము తదితరులు పాల్గొన్నారు.



## ఆపరేషన్ ముస్కాన్ లో 133 మంది పిల్లలకు రక్షణ : ఎస్పి డి.జానకి



**పాలమూరు మేజర్‌న్యూస్:** “బాలల రక్షణే లక్ష్యంగా జులై ఒకటి నుండి 31 మధ్య నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్-11లో 133 మంది పిల్లల రిస్క్యూ చేశామని ఎస్పీ.డీ.జానకి శుక్రవారం ముస్కాన్‌లో పాల్గొన్న అధికారులతో జరిగిన సమావేశంలో మాట్లాడారు. గుర్తించిన బాల బాలికలందరిని వారి తల్లిదండ్రులు, బంధువులకు అప్పగించామని,అన్ని శాఖల సమన్వయంతోనే ఈ ఆపరేషన్ ను విజయవంతంగా పూర్తి చేశామని పేర్కొన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన,బడి ఈడు పిల్లలు బడులలో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.రాష్ట్ర, దేశ అభివృద్ధి యువతపై ఆధారపడి ఉంటుందన్నారు.ఈ ఆపరేషన్‌లో పోలీసులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్‌ల సమన్వయంతో ముమ్మరంగా రిస్క్యూ చేపట్టామన్నారు. రిస్క్యూ చేసిన వారిలో 122 మంది బాలురు, 11 మంది బాలికలు కాగా 38 మంది ఇతర రాష్ట్రాలకు చెందిన వారున్నారని, అందులో 34 మంది బాలురు, 4 మంది బాలికలున్నట్లు వెల్లడించారు. ఇటుకబట్టీలు, హోటళ్ళు, కిరాణ షాపులు, మెకానిక్ షాపులు, రోడ్లపై భిక్షాటన చేస్తున్న పరిస్థితుల్లో ఉన్న పిల్లలను గుర్తించి కౌన్సిలింగ్ అనంతరం తల్లిదండ్రులకు అప్పగించామన్నారు. బాల కార్మికులతో పని చేయించిన సంబంధిత షాపు యజమానులపై మొత్తం 43 కేసులు నమోదు చేశామని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న నోడల్ అధికారి రత్నం, అన్ని శాఖల అధికారులను, పోలీస్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

## పదవి విరమణ పొందిన ఏ. ఎస్సై అమర్నాథ్‌ను ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** ప్రజలకు ఉత్తమ సేవలు అందించడం ద్వారానే పోలీస్ శాఖ కు, వ్యక్తులకు తగిన గుర్తింపు వస్తుందని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు, ఐపీఎస్ అన్నారు. పదవి విరమణ పొందిన గద్వాల్ రూరల్ ఏ. ఎస్సై అమర్నాథ్ ను జిల్లా ఎస్పీ తమ ఛాంబర్ లో ఘనంగా సత్కరించి, వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ–1990లో అమర్నాథ్ కానిస్టేబుల్ గా నియామకమై, తర్వాత కాలంలో హెడ్ కాన్స్టేబుల్‌గా, ఎ.ఎసైగా పదోన్నతి పొంది, ప్రస్తుతం గద్వాల్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు ఎ.ఎసైగా ఎంతో బాధ్యతగా విధులు నిర్వహించారని, దాదాపుగా 35 సంవత్సరాలు పోలీసు శాఖలో విశిష్ట సేవలు అందించి నేడు పదవి విరమణ చేయడం తీరని లోటు అన్నారు. వారు పోలీసు శాఖకు అందించిన సేవలు మారువలేనివని వారి సేవలను కొనియాడారు. రిటైర్మెంట్ అనంతరం పోలీసు శాఖ నుండి వారికి రావలసిన అన్నిరకాల రిటైర్మెంట్ బెన్ఫిట్స్ సకాలంలో అందేవిధంగా చూస్తామని, రిటైర్మెంట్ అనంతరం కూడా ఆ భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు ఇవ్వాలని, మిగిలిన శేష జీవితం అతని కుటుంబంతో సంతోషంగా, ఆరోగ్యంగా గడపాలని ఆకాంక్షించారు. జిల్లా పోలీస్ శాఖ తరపున వారికి, వారి కుటుంబాలకు ఎల్లవేళలా సహాయ, సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎస్పీ మొగులయ్య,ఎఓ సతీష్, గద్వాల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,ఎస్సై శ్రీకాంత్ మరియు రిటైర్డ్ అవుతున్న కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వినూత్న ప్రయోగం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలో పలు గ్రామాలలో ప్రస్తుతం రైతులు ఖరీఫ్(వానాకాలం)పంటగా వరిని ముమ్మరంగా నాటుతున్నారు. శుక్రవారం మండల పరిధిలోని హన్మసానిపల్లి గ్రామంలో రాజు అనే యువకుడు తన పొలంలో వరి నాటుతున్న కూలీలకు నారును అందించటానికి వినూత్న ప్రయోగంగా తన ద్విచక్ర వాహనానికి ఇనుప బండిని అమర్చి అందులో నారును తరలిస్తూ మేజర్ న్యూస్ కు కనిపించిన దృశ్యం.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని పద్మశ్రీ నగర్ కాలనీ చెందిన జంగయ్య అనారోగ్యంతో మృతి చెందరు. ఈ విషయాన్ని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సూర్యా ప్రకాష్ రావు ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ తన అనుచరుల ద్వారా 3వేల రూపాయల నగదును శుక్రవారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, బిఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ అధ్యక్షుడు వట్టేపు కిషోర్, ఉప్పల వెంకటేష్ మిత్ర మండలి సభ్యులు పూరి రమేష్, వెంకటేష్, శేఖర్ తదితరులు ఉన్నారు.

## సుప్రీం తీర్పు చారిత్రాత్మకం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రా త్మకమని నారాయణపేట జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామా జీ ఒక ప్రకట నలో పేర్కొన్నారు. బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు అం శంపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పునకు అనుగుణంగా అసెంబ్లీ స్పీకర్ వెంటనే నిర్ణయం తీసుకోవాలనీ అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు మేరకు మూడు నేళల్లోపు నిర్ణయం తీసుకోవాలన్నా రు. గతంలో రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు తెచ్చిన పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టానికీ కాంగ్రెస్ పార్టీ అనేక మార్పులు చేయడమే కాకుం డా దానిని దుర్వినియోగం చేసిందనీ విమర్శించా రు. అలాగే బి ఆర్ ఎస్ సైతం పార్టీ ఫిరాయింపులను సమ ర్థించుకుంది అన్నా రు. ఇప్పు డు కాంగ్రెస్ అదేపని చేస్తున్న దని అన్నారు. అసెంబ్లీ స్పీకర్ సుప్రీం కోర్టు కు అనుగుణంగా పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసి రాజ్యాంగా న్ని పరిరక్షించాలని కోరారు.

## ట్రాన్స్ ఫార్మర్‌ను కమ్మేస్తున్నా చెట్లతీగలు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కారుకొండ గ్రామంలో రైతుల పంట పొలాలకు విద్యుత్ సరఫరా చేసే ట్రాన్స్ ఫార్మర్ ను చెట్ల తీగలు పూర్తిగా కమ్మేస్తున్నాయి. మనుషులు,జంతువులు ప్రమాద బారిన పడకముందే విద్యుత్ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించే దిశగా ఆలోచించాలి. కాగా గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజును వివరణ కోరగా త్వరలోనే చర్యలు చేపడతామన్నారు.

## ఉపాధి హామీపై సామాజిక తనిఖీ కార్యక్రమం



**కోయిలకొండ మేజర్ న్యూస్ :** మండలంలో జరిగిన ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ ప్రారంభమైంది. శుక్రవారం మండల కేంద్రమైన కోయిలకొండలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సామాజిక తనిఖీ బహిరంగ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామాలలో ఈజీఎస్ ద్వారా చేసిన పనుల గురించి నివేదికలో చదివి విన్నవించారు. సామాజిక తనిఖీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఆర్‌డిఓ నరసింహులు, అడిషనల్ డిఆర్‌డిఓ ముసాయిదా బేగం, మరో అధికారి స్మృతి, ఎంపీడీవో కాళప్ప, ఏవివో ప్రేమలత, ఏపీవో నరసయ్య, పిఆర్‌ఏ ఈ వెంకటేష్, అంబుడుసు పర్సన్ సంతోష్, తదితరులు హాజరయ్యారు. 2024 –25 సంవత్సరానికి గాను మండలంలోని వివిధ గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి హామీ పనుల పై 15వ విడత సామాజిక తనిఖీని అధికారులు చేపట్టారు. చేసిన పనులపై సామాజిక తనిఖీలో విచారణ చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి కోసం స్వయంకృషితో జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి పరినీతిలో అగ్రహారం



**రాజపూర్ మండలం మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండలం పొట్లపల్లి గ్రామ ప్రజల దాహాన్ని తీర్చుట కొరకు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తన సొంత నిధులతో మంచినీటి బోరు వేయించడం జరిగింది. అమ్మవారు మైసమ్మ తల్లి ఆశీస్సులతో మూడు ఇంచుల నీరు పడడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనిరుధ్ రెడ్డి మాతృమూర్తి శశికళ, సత్యనారాయణ, సలీమ్, లక్ష్మయ్య, శ్రీశైలం, సంజీవ రెడ్డి,శ్రీను,యాదగిరి, ప్రభాకర్, యాదయ్య, భరత్, అనిల్, రాజేందర్, నరేష్, సత్యనారాయణ, సమ్మద్, శ్రీశైలం, తదితరులు పాల్గొనడం జరిగింది గ్రామస్తులు సంతృప్తి తో జనంపల్లికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

## కాసం కృష్ణమూర్తి సేవలు చిరస్మరణీయం

**- అఖిలభారత వ్యాకాస మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ రాములు**




**పాలమూరు మేజర్ న్యూస్:** రాగన్న దళంతో నైజాం నిరంకుశ పాలకులను గడగడ లాడించిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ కృష్ణమూర్తి సేవలు చిరస్మరణీయమైనవని అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు ఏ రాములు అన్నారు. కాసం కృష్ణమూర్తి 19వ వర్ధంతి ని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సిఐటి యూ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కమ్యూనిస్టు గేరిల్లా దళాల్లో రాగన్నగా పేరు మార్చుకొని, నిజం గుండాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన ధీశాలి అని,వ్యవసాయ కార్మిక సంఘానికి,కమ్యూనిస్టు పార్టీకి ఎన్నో సేవలందించారని కొనియాడారు. సిఐటియు సీనియర్ నాయకులు కిల్లె గోపాల్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్, సహాయ కార్యదర్శి భగవంత్, సిఐటియూ, ఎస్ఎఫ్ఐ నాయకులు చంద్రకాంత్, రాజ్ కుమార్,భరత్,కృష్ణయ్య పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ను పరామర్శించిన టీచర్స్ జేపీసీ నాయకులు



**నాగర్ కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తల్లి ఆకస్మిక మరణం పొందిన సందర్భంగా వరంగల్లో ఏర్పాటు చేసిన దశ దిన కర్మ కార్యక్రమానికి నాగర్కర్నూల్ జిల్లా టీచర్స్ %జీూజ% నాయకులు హాజరై కలెక్టర్ ని పరామర్శించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాతృమూర్తి శాంతమ్మ చిత్రపటానికి పువ్వులు వేసి నివాళి అర్పించడం జరిగిందని తెలిపారు. కలెక్టర్ మాతృమూర్తి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని కోరుతు. కుటుంబ సభ్యులు ధైర్యంతో ఉండాలని జేఏసీ నాయకులు కోరారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ %జీూజ% చైర్మన్ దొడ్ల సత్యనారాయణ రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు విజయకుమార్, కో చైర్మన్ రాజారెడ్డి, గుడిపల్లి నిరంజన్, జిల్లా బాధ్యులు సురేందర్ రెడ్డి, సాయి రెడ్డి, లక్ష్మీనారాయణ, రవీందర్, ఆంజనేయులు, సీతారాం, సామ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మరికల్ దసరా ఉత్సవాలకు అడ్వకేట్ అయ్యప్ప 50 వేల విరాళం



**మరికల్ మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని పాత కుర్వ గేరి శ్రీమల్లికార్జున స్వామి దేవాలయంలో నిర్వహించే దసరా ఉత్సవాలకు గాను మరికల్ పట్టణానికి చెందిన న్యాయవాది ఎల్. అయ్యప్ప 50 వేల రూపాయలను ఆలయ కమిటీ సభ్యులు జగదీష్, తిప్పయ్యలకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా న్యాయవాది అయ్యప్ప మాట్లాడుతూ రానున్న దసరా ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు తనవంతు సహాయంగా 50 వేల రూపాయలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. దసరా ఉత్సవాలను వైభవంగా నిర్వహించడానికి అందరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్ గ్రామానికి ఆర్టీసీ బస్సు పున ప్రారంభం సంతోష వ్యక్తం చేసిన గ్రామస్తులు



**నర్వ మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని రాంపురం గ్రామానికి ఆర్టీసీ బస్సు పున ప్రారంభం కావడంతో గ్రామస్తులు సంతోష వ్యక్తం చేయడం జరిగింది. ప్రతిరోజు ఉదయం 8:30నిమిషాలకు, మళ్లీ సాయంత్రం నాలుగు 5 గంటలకి మరికల్ నుండి రాంపూర్ ఊరిలోకి వచ్చి ఆత్మకూర్ వెల్తుంది. గతంలో టిఆర్ఎస్ పార్టీ రాగానే ఆర్టీసీ బస్సు బంద్ అయింది. మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి కి దృష్టికి తీసుకెళ్లగా, రాంపూర్ గ్రామంపై ఉన్న ప్రత్యేకమైన ప్రేమతో,వారు ఆర్టీసీ అదికారులతో మాట్లాడి ఆదేశించి పునఃప్రారంభింపచేశారు. వారికి మా రాంపూర్ గ్రామం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అని అన్నారు. ఈకార్యక్రమంలో డిసిసి జనరల్ సెక్రటరీ నాగన్నగారి శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నాగన్నగారి వివేక్ వర్దన్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు నాగన్నగారి నర్సింహారెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి అద్దె బస్సు దారుల నిరసన బస్సులు లేక ప్రయాణీకుల అవస్థ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట డిపోలో శుక్రవారం ఆర్టీసి అద్దె బస్సు దారులు మెరుపు నిరసనకు దిగడంతో ప్రయాణికులు అవస్థలు పడ్డారు. వారికి రావాల్సిన బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆందోళనకు దిగారు. అద్దె బస్సులు కదలక డిపోలో ఉన్న బస్సులు చాలక బస్సులు లేక ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ముఖ్యంగా విద్యార్థులు విద్యాసంస్థలకు చేరుకోలేక అవస్థలు పడ్డారు. అధికారుల నిర్లక్ష్యంతోనే అద్దె బస్సు దారులు మెరుపు నిరసనకు దిగడంతో ఇబ్బందులు పడాల్సి వచ్చిందనీ ప్రయాణీకులు వాపోయారు.

## అభివృద్ధి పనులు పరిశీలించిన కలెక్టర్






**కోస్గి మేజర్‌న్యూస్( రూరల్):** పట్టణ కేంద్రంలోని శ్రీరామ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న బ్యాట్మెంటన్ కోర్టును మరియు పలు అభివృద్ధి పనులను కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు అనంతరం పట్టణంలోని వేణుగోపాల స్వామి ఆలయాన్ని సందర్శించి ఆలయ సమస్యలు తెలుసుకున్నారు కార్యక్రమంలో పాల్గొన్నవారు నారాయణపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ వార్ల విజయకుమార్ స్థానిక తహసిల్దార్ శ్రీనివాసులు మున్సిపల్ కమిషనర్ నాగరాజు కోస్గి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుడుం శ్రీనివాస్ వేణుగోపాల స్వామి ఆలయ చైర్మన్ జి కృష్ణమూర్తి మరియు మున్సిపల్ ఏఈ జ్ఞానేశ్వర్ ఎండోమెంట్ ఏఈ రాజేందర్ రెడ్డి మున్సిపల్ మేనేజర్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## అంబాత్రియ పీఠాధిపతి పరశ్రీ స్వామిని కలిసిన మండల కాంగ్రెస్ యువ నాయకులు



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కాంగ్రెస్ యువ నాయకులు చందు గౌడ్ వారి జన్మదిన సందర్భంగా. జన్మదినం పురస్కరించుకొని మంచి ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని నారాయణ పేట్ జిల్లా. బిజ్వార్ శ్రీ, శ్రీ, అంబత్రాయ త్రీశక్తి పీఠం " పీఠాధిపతి" శ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామి 'వారి ఆశీర్వాదం తీసుకోవడం. జరిగిందని వారు తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మత్య కళాశాల పెబ్బేర్ విద్యార్థులు ఎంపిక



**పెబ్బేర్ మేజర్ న్యూస్ :** ఈ నెల 3.4. తేదీల్లో హనుమకొండ జెఎన్,స్టేడియంలో జరగబోయే తెలంగాణ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మత్య కళాశాల పెబ్బేర్ విద్యార్థులు ఎంపిక అయ్యారు.సీనియర్స్ విభాగంలో లాంగ్ జంప్ లో మొదటి స్థానంలో నిలిచి టీ గణేష్ ,హరిజన్ శిరీష ఎంపికయ్యారు డిస్టిక్ అథ్లెటిక్స్ లో ప్రతిభ కనబరిచినటువంటి విద్యార్థులను కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ దుర్గం సకారం అభినందించారు. వారు మాట్లాడుతూ క్రీడలలో రాణించినవారు అన్ని రంగాలలో ముందు ఉంటారని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకుంటారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓఎస్ ఏ డాక్టర్.భాను ప్రకాష్ కళాశాల ఉపాధ్యాయ బృందం ఫిజికల్ డైరెక్టర్ దామోదర్ పాల్గొన్నారు.

# మహిళలు బాలికల రక్షణకు షీటీంమ్స్‌తో నిరంతర నిఘా



**పాలమూరు మేజర్ న్యూస్:** జిల్లాలో మహిళలు బాలికలకు, భద్రతా భరోసా కల్పించేందుకు రద్దీ ప్రదేశాలు విద్యాసంస్థల వద్ద షీ టీమ్స్‌తో నిరంతరం నిఘా ఏర్పాటు చేస్తున్నామని ఎస్పీడీ జానకి తెలిపారు. మహిళలు, బాలికలు, విద్యార్థినిలు వేధింపులకు గురైనట్లయితే వెంటనే జిల్లా షీ టీమ్ నెంబర్ 8712659365 లేదా డయల్ 100కు పిర్యాదు చేయాలని బాధితులకు రక్షణగా నిలుస్తామన్నారు. జులైలో మహిళలను, విద్యార్థినులను వేధిస్తున్న పోకిరీలను అదుపులోకి వారి తల్లిదండ్రుల సమక్షంలో శుక్రవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొత్తం 25 ఫిర్యాదులకు గాను ఇద్దరికీ కౌన్సిలింగ్ నిర్వహించామని, 15 మందిని రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నామని, ఐదు మందిపై ఈ పెట్టి కేసు నమోదు చేశామన్నారు. షీ టీమ్స్ బృందాల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, రెసిడెన్షియల్, కేజీబీవీ, మోడల్ స్కూళ్లలో విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ లపై నిత్యం అవగాహన కల్పిస్తున్నామన్నారు. వేధింపులు, ర్యాగింగ్ దాడులనుండి బాలికలు మహిళలకు రక్షణ కల్పించేందుకు షీ టీం బృందాలు, పోలీస్ సిబ్బందికి ప్రజలంతా సహకరించాలని కోరారు.

## కళా సాహితీ వేదిక అధ్యక్షులు ప్రధాన ఉపాధ్యాయులు పలుస శంకర్ గౌడ్ పదవి విరమణ వీడ్కోలు సభకు హాజరైన

### - మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి



**వనపర్తి టౌన్ మేజర్‌న్యూస్:** శంకర్ గౌడ్ అంకితభావంతో పనిచేసి వృత్తికే వన్నెతెచ్చారు. శేషజీవితం కాదు విశేషమైన జీవితాన్ని సమాజసేవకు అంకితం చేయాలి : మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి కళా సాహితీ వేదిక అధ్యక్షులు,ప్రధానోపాధ్యాయులు పలుస.శంకర్ గౌడ్ పదవీ విరమణ వీడ్కోలు సభ శ్రీలక్ష్మీ కృష్ణ గార్డెన్ నందు ఉపాధ్యాయులు, అభిమానులు,( శేయోభిలాషులు, పత్రికా ప్రతినిధులతో ఘనంగా జరిగింది. ఇట్టి సమావేశానికి మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి మరియు మాజీ ఎం.పి, మాజీ ఎం.ఎల్.ఏ రావుల.చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిలుగా హాజరై పలుస. శైలజా శంకర్ గౌడ్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశానికి బైరోజు.చంద్రశేఖర్ గారు అధ్యక్షత వహించారు.మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ శంకర్ గౌడ్ తన అంకితభావంతో పనిచేసి ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చినారు అని రిటైర్మెంట్ తర్వాత తన శేషజీవితాన్ని కాదు తన అనుభవంతో సమాజ సేవకు విశేషమైన జీవితాన్ని ఉపయోగించాలని సూచించారు.శంకర్ గౌడ్ రిటైర్మెంట్ నిన్న జరిగింది శుక్రవారం రోజు తన పుట్టినరోజు కావడం యాధృచ్చికం అయినా సమాజములో శంకర్ గౌడ్ నూతన పాత్ర పోషించ టానికి నాంది కావాలని ఆకాంక్షించారు. సాహితీ కళావేదిక ప్రారంభించి ఎందరో కళాకారులను, సంస్కృతి సాంప్రదాయాలను సమాజానికి తెలియజేసినారని వారి మున్ముందు చేయబోయే కార్యక్రమాలకు తమ సహకారం ఉంటుందని మరోసారి వారికి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఏ రంగంలోనైనా ఉన్నత శిఖరాలకు చేరాలంటే గురువుల బోధన,ఆశీర్వాదం ముఖ్యమని అటువంటి ఉపాధ్యాయ వృత్తిని నిర్వర్తించిన శంకర్ గౌడ్ ధన్యజీవి అని కొనియాడారు. శంకర్ గౌడ్ వృతి ఉపాధ్యాయుడు అయిన ప్రవృతి రీత్యా ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలు, సమాజ సేవలు చేశారని వారు స్థాపించిన కళా సాహితీ వేదిక భవిష్యత్తు తరాలకు మార్గదర్శనమైంది అని అన్నారు. వనపర్తి సంస్థానం విద్యకు, సాగునీరు, తాగు నీరుకు పాలకులు పెట్టింది పేరని అటువంటి మన వనపర్తిని పాలకులు ఎవరైనా బ్రాండ్ ఇమేజ్ కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమములో గట్టు యాదవ్, వామను గౌడ్,వాకిటి శ్రీధర్, పలుస. రమేష్గౌడ్, నందిమల్ల. అశోక్, ఉపాధ్యాయులు రవిప్రసాద్, కంటే. ఆంజనేయులు, వరప్రసాద్, జన జ్వాల. రాధాకృష్ణ,రాజారాం ప్రకాష్, షేక్.జహంగీర్, బండారు. కృష్ణ, ఉంగ్లం. తిరుమల్, నాగన్న యాదవ్, ఆవుల.రమేష్, యుగంధర్ రెడ్డి, చిట్యాల. రాము తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్ శ్రీధర్



**ఐజ మేజర్ న్యూస్ :** ఐజ మున్సిపాలిటీలోని 13 14వ వార్డులలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం మొదలుపెట్టిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ ఆర్ శ్రీధర్ అనంతరం మాట్లాడుతూ అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్.ఏ సంపత్ కుమార్ చొరవతో ఐజ పట్టాలను అత్యధిక ఇందిరమ్మ ఇళ్ళను కేటాయించడం జరిగింది అని సంపత్ కుమార్ ఆదేశానుసారం ప్రతివార్డులో ప్రభుత్వ నిబంధన అనుకూలంగా లబ్ధిదారులను ఎంపిక చేయడం, ఎంపికైన ప్రతి లబ్ధిదారుడు తనసొంత ఇంటి కల సహకరం చేసుకునే విధంగా నిర్మాణ కార్యక్రమాలు చేపట్టలని కోరడం జరుగుతుంది అని, ప్రజలు ఎవ్వరు అధైర్య పడద్దని ఇప్పుడు రానివారికి రెండవ విడతలో వస్తాయ నీ అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఆర్ శ్రీధర్‌తో పాటుగా 13 14 వ వార్డులో ఇందిరమ్మ లబ్ధిదారులు వారి యొక్క ఇంటి నిర్మాణం కొరకు పునాదులు తీసే కార్యక్రమంలో 13వ వార్డు ఇన్చార్జి జయ్యన్న మరియు 14వ వార్డు ఇన్చార్జి వీరేష్ వారితో పాటుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు పాల్గొనడం జరిగింది.

# చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

### - జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఇందిర



**పాలమూరు మేజర్‌న్యూస్:** విద్యార్థులు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి డి. ఇందిర అన్నారు. రాష్ట్ర, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థలు,జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఎంబీఎస్ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన న్యాయ అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. ర్యాగింగ్, మేనస్ అండ్ నల్సాలో భాగంగా కార్యక్రమాలు చేపట్టమన్నారు. మాదక ద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే అనర్థాలు, ర్యాగింగ్ నిషేధ చట్టం,చైల్డ్ లేబర్, చైల్డ్ మ్యారేజ్ వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. సదస్సులో కళాశాల ప్రిన్సిపాల్ భీం రెడ్డి, న్యాయవాదులు రవికుమార్ యాదవ్, యోగేశ్వర్ యాదవ్, అశోక్ గౌడ్, పి ఎల్ వీలు, కళాశాల విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## మృతిచెందిన పోలీసు కుటుంబాలకు కార్పస్ ఫండ్ చెక్కులు అందజేసిన జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస్ రావు



గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్: పోలీస్ సాయుధ దళ కార్యాల యంలో విధులు నిర్వహిస్తున్న ఏఆర్ఎస్ఐ యాదయ్య 2022 ఫిబ్రవరి లో అనారోగ్య సమస్యతో మృతిచెందారు. అలాగే ఇటిక్యాల పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహించిన దివిజా నాయక్ (పిసి-3590), 2024 సెప్టెంబర్ నెలలో అనారోగ్యం తో మృతి చెందారు. ఈ నేపథ్యంలో జిల్లా పోలీస్ కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులకు- దివిజా నాయక్ కుటుంబానికి భద్రత నిధుల క్రింద 60,000 రూపాయల కార్పస్ చెక్ ను, ఏ ఆర్ ఎస్ ఐ యాదయ్య కుటుంబ సభ్యులకు 49,800 రూపాయల కార్పస్ చెక్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ బాధిత కుటుంబాల స్థితిగతులను తెలుసుకొని మాట్లాడుతూ వారి కుటుంబా నికి పోలీస్ శాఖ అన్నివేళలా అండగా ఉంటుందని తెలిపారు. వారికీ రావాల్సిన ఇతర బెనిఫిట్స్ కూడా త్వరగా వచ్చేలా చూడాలని కార్యాలయ ఏ. ఓ కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దివిజా నాయక్ భార్య శారదా, ఏ ఆర్ ఎస్ ఐ యాదయ్య కుటుంబ సభ్యులు, ఎ.ఓ సతీష్ పాల్గొన్నారు.

## పర్దిపురంలో డ్రై డే కార్యక్రమంను నిర్వహించిన ప్రోగ్రాం ఆఫీసర్ రాజు



ఐజ మేజర్ న్యూస్ : జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండల పరిధిలోని పర్దిపురం లో శుక్రవారం రోజు అధికారులు డ్రైడే కార్యక్రమం నిర్వహించారు, ఈ డ్రైడే కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ రాజు పాల్గొన్నారు అనంతరం రాజు మాట్లాడుతూ డ్రై డే కార్యక్రమం లో భాగంగా ప్రజలకు ప్రతి శుక్రవారం డ్రైడే ను ప్రజలు పాటించాలని ఇలా పాటించడం వల్ల దోమల ద్వారా వచ్చే అనేక రకాల వ్యాధులను అరికట్టవచ్చని అన్నారు. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం దోమల ద్వారా వచ్చే వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి శుక్రవారం డ్రై డే ఫ్రైడే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రాం ఆఫీసు రాజు అన్నారు. నిలువ ఉన్న నీటి తొట్లలో లార్వాలను పరిశీలించారు. ఎప్పటికప్పుడు మంచినీటితో నిలువ ఉన్న తొట్లను ప్రతి శుక్రవారం విధిగా కడిగి ఆరబెట్టి తర్వాత మరల వాడుకోవాలని ప్రజలకు అవగాహన చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు కవిత, తిప్పమ్మ లతోపాటు ఆశ కార్యకర్తలు ప్రజలు ఉన్నారు.

## కేంద్రీయ విద్యాలయం స్థాపన కొరకు స్థల పరిశీలన



మల్దకల్ మేజర్న్యూస్: మండల కేంద్రంలో శుక్రవారం కేంద్రీయ విద్యాలయం స్థాపనకు స్థలం పరిశీలన ప్రస్తుత సంవత్సరంలో తాత్కాలికంగా ప్రారంభించడానికి మల్దకల్ లో గల హరిత టూరిజం హోటల్ ఎండోమెంట్ స్థలంలో ఏర్పాటు చేయుటకు కేంద్రీయ బృందం పరిశీలన చేయడ జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ అబ్దుల్ ఘని పి.కృష్ణవేణి అసిస్టెంట్ కమిషనర్ ప్రాంతీయ కార్యాలయం హైదరాబాద్, కేంద్రీయ విద్యాలయ సంఘటన్, పాయల్ ప్రియదర్శిని, కేంద్రీయ విద్యాలయ కర్నూల్ ప్రిన్సిపల్, హరి ప్రసాద్ టీచర్ కర్నూల్ , మండల తహశీల్దారు రూప్సీ రాణి, మండల విద్యాధికారి జి సురేష్, విద్యాశాఖ సూపరింటెండెంట్ వీర శేఖర్, జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి శాంతిరాజు ,మండల సర్వేయర్ హరికృష్ణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## చెక్కుల పంపిణీ



నారాయణపేట జిల్లా ( కోస్గి రూరల్) మేజర్ న్యూస్ : మండలం లోని సర్జఖాన్ పేట్ గ్రామములో శుక్రవారం నాడు ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులను ఏడుగురు లబ్ధిదారులకు మొత్తం 4,74,000 రూపాయల చెక్కులను మాజీ సర్పంచ్ సందిల్ హరీష్ గౌడ్ లబ్దిదారులకు అందజేశారు ఇట్టి కార్యక్రమంలో సర్జఖాన్ పేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శెట్టి శివకుమార్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రెవెన్యూ అడిషనల్ కలెక్టర్‌గా శ్రీను భాద్యతలు స్వీకరణ



నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్న్యూస్: ప్రజల సమస్యలపై స్పందిస్తూ పనిచేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. కల్వకుర్తి ఆర్డీవో గా పనిచేస్తూ పదోన్నతిపై నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) గా బాధ్యతలు తీసుకున్న ఎస్ శ్రీను శుక్రవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ను కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ : ఏడిఏ సంగీత లక్ష్మి



మల్లకల్ మేజర్ న్యూస్: మండలం లోని పలు ఎరువుల దుకాణాలని ఎడిఎ సంగీత లక్ష్మి శు క్రవారం తనికి చేపట్టారు. ఏల్కూర్ లోని ఆగ్రో రైతు సేవ కేంద్రం ను తనికి చేశారు. ఆమె మాట్లాడుతూ లైసెన్స్ కలిగిన ఎరువుల డీలర్స్ రైతులకి అవసరం మేరకు ఎరువులను అందుబాటులో ఉంచాలని ఈ పాస్ మెషిన్ ద్వారానే అమ్మకాలు చెయ్యాలని, స్టాక్ బోర్డు ఉంచాలని ఎంఆర్పీ ధరలకే అమ్మాలని లేనిచో తగు చర్యలు తీసుకుంటామని ఆదేశించారు. మండల వ్యవసాయ అధికారి కె. రాజశేఖర్ మాట్లాడుతూ మండలంలో ఎరువుల కొరత లేకుండా రైతులకి చూడాలని సూచించారు.

## ఉపాధి సిబ్బందికి ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం



తెలకపల్లి మేజర్ న్యూస్: తెలకపల్లి మండల పరిషత్ కార్యాలయంలో శు క్రవారం ఉపాధి పనులపై సిబ్బందికి ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎన్, ఎం,ఎం, ఎస్ ( నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం ) ద్వారా పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ పథకం సిబ్బందికి ఎంపీడీవో శ్రీనివాసులు ఆధ్వర్యంలో సి ఆర్ పి చంద్ర సిద్ధార్థశిక్షణ ఇచ్చారు. క్షేత్రస్థాయిలో ఉపాధి కూలీలకు పని ప్రదేశంలో హాజరు నమోదు ఎలా చేయాలి, ఎక్కడ చేయాలి అనే అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు, ఏపీఓ మల్లేష్, ఈసీ రామస్వామి, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకుల నియామకానికై దరఖాస్తు చేసుకోండి



నారాయణపేట జిల్లా ( కోస్గి రూరల్) మేజర్ న్యూస్ : కోస్గిలోని ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకానికై దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు తెలిపారు అర్హత కలిగిన అభ్యర్థులు అన్ని సర్టిఫికేట్లతో ఈ నెల 5 వరకు కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఖాళీల వివరాలు ఇలా కెమిస్ట్రీ – 2, ఫిజిక్స్ – 2, మాథ్స్ – 2, ఈఈఈ – 3, సివిల్ – 4, కంప్యూటర్ అప్లికేషన్స్ – 3 ఉన్నట్టు ఆయన తెలిపారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్



మల్దకల్ మేజర్ న్యూస్: మండల పరిధిలోని తాటికుంట గ్రామ రిజర్వాయర్ నుండి శు క్రవారం అక్రమంగా ఇసుక తరలిస్తుండగా ట్రాక్టర్ ను మల్దకల్ పోలీసులు సీజ్ చేశారు. గట్టు మండలం పెంచికలపాడు గ్రామం చెందిన ట్రాక్టర్ తాటికుంట డ్యామ్ నుంచి ఇసుకని అక్రమంగా మద్దెలబండ గ్రామం మీదుగా మల్దకల్ గ్రామానికి తరలిస్తుండగా స్థానిక ఎస్సై నందికర్ ఆదేశాల మేరకు సిబ్బంది తెలుగు లక్ష్మణ్, నవీన్ ట్రాక్టర్ ను తనిఖీ చేసి స్థానిక స్టేషన్ కు తరలించారు. ట్రాక్టర్ కు ఇసుక పత్రాలు అడగగా డ్రైవర్ ఎలాంటి పత్రాలు లేవని తెలిపారు. ఎస్సై నందికర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ప్రజా భద్రత పోలీస్ బాధ్యత అవగాహన



పాలమూరు మేజర్న్యూస్: మహబూబ్‌నగర్ 2టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ట్యాక్సీ స్టాండ్ ఏరియాలో శుక్రవారం ఏర్పాటుచేసిన ప్రజా భద్రత %-% పోలీసు బాధ్యత అవగాహన కల్పించారు. టూటౌన్ సిఐ మహమ్మద్ ఎజాజుద్దీన్ మాట్లాడుతూ స్కూళ్ళు, కాలేజీలు, గ్రామాలు, పట్టణాలు, మారుమూల ప్రాంతాలల్లో పోలీసు అందుబాటులో ఉన్నాయని, నేరాల నివారణకు ప్రజలు చైతన్యవంతం కావాలని తెలిపారు. రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్ల వివరాలు పోలీసు రికార్డులో ఉంటాయని ఎన్నికల సమయంలో గందరగోళం సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. "సైబర్ మోసాలు,డ్రగ్స్, గంజాయి, మద్యం, పేకాటకు దూరంగా ఉండాలని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో 2టౌన్ ఎస్ఐ నరేందర్ రెడ్డి, ఎఎస్ఐ శ్రీనివాస్ గౌడ్, సిబ్బంది,పట్టణ ప్రజలు, డ్రైవర్లు, సురక్ష పోలీసు కళాబృందం,టీమ్ సభ్యులు, పాల్గొన్నారు.

## ఉరివేసుకొని వ్యక్తి మృతి

గోపాలపేట మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మున్ననూరు గ్రామానికి చెందిన దాసరి కురుమూర్తి (35) చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ట్లు గ్రామస్తులు తెలిపారు గత కొంతకాలంగా కుటుంబ తగాదాలు ఉండేవని భార్య తల్లిగారు ఊరు అయినా జయన్న తిరుమలాపూర్ గ్రామానికి వెళ్ళగా మనస్థాపాల గురై వ్యవసాయ పొలం దగ్గర చెట్టు గురి చేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు మృతుడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## అప్రమత్తతే పరిష్కారం

### - షీటీం, ఎస్సై వీణారెడ్డి, జిల్లా షీ టీం ఇన్చార్జ్ ఏఎస్ఐ విజయలక్ష్మి



కోడేరు, మేజర్ న్యూస్: మహిళలు, పిల్లలు మానవ అక్రమ రవాణా కు దూరంగా ఉండండి అంటూ కోడేరు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో షీ టీం, హ్యూమన్ ట్రాఫికింగ్, భరోసా వారు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళలకు, అమ్మాయిలకు ఎలాంటి సమస్యలు వచ్చిన వెంటనే 8712657676 నెంబర్ కి కాల్ చేయాలని షీ టీం జిల్లా ఇంచార్జి విజయలక్ష్మి వివరించారు. మానవ అక్రమ రవాణా అనేది ఒక తీవ్రమైన నేరం. ఇది బాధితుల జీవితాలను నాశనం చేస్తుంది. ఈ నేరాన్ని అరికట్టడానికి, అక్రమ రవాణా నిరోధక చట్టం చాలా ముఖ్యమైనది. ఈ చట్టం ద్వారా, బాధితులకు రక్షణ కల్పించడమే కాకుండా, అక్రమ రవాణాకు పాల్పడిన వారిని శిక్షించడం ద్వారా భవిష్యత్తులో ఇలాంటి నేరాలు జరగకుండా నిరోధించవచ్చు. జిల్లా వ్యాప్తంగా హ్యూమన్ ట్రాఫికింగ్ పనిచేస్తుంది అని ఏ హెచ్ టి యు మెంబెర్ శేఖర్ గౌడ్ వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ భగవేని నర్సింహులు, సీనియర్ లెక్చరర్ శ్రీమతి పద్మావతమ్మ, షీటీం మెంబెర్ వెంకటయ్య, భరోసా టీం జ్యోతి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి వేదికగా భరతనాట్య నృత్య ప్రదర్శన



ఊట్కూర్ మేజర్న్యూస్: మండల కేంద్రంలోని పూజారి అలేఖ్య గౌడ్ (అడ్వకేట్) పూజారి సమర సింహా గౌడ్ (%=జ%) పుత్రిక పూజారి ఆద్య శ్రీ గౌడ్ భరతనాట్య ప్రదర్శన యాదాద్రి లోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయినా శ్రీ లక్ష్మి నరసింహ స్వామి జన్మ నక్షత్రం పర్వదినానా గిరి ప్రదక్షిణ మహోత్సవం శ్రీ వేంకట అన్నమాచార్య సేవ ట్రస్ట్ సంస్కృతి తెలంగాణ వారి ఆధ్వర్యంలో శ్రీమాన్ శ్రీ శ్రీ శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల వారి ద్వాదశ తరము అన్నమయ్య సేవ తెలంగాణ డైరెక్టర్ శ్రీమతి మీనాక్షి శ్రీనివాస్ పర్యవేక్షణలో ఆద్య నృత్యాలయా నాట్యా చారిణి గురువర్యులు నారాయణ పేట జిల్లా సంస్కృతిక సమైక్య భారతి అధ్యక్షులు, మక్తల్ ఆద్య నృత్యాలయ ఫౌండర్ శ్రీమతి జోషి హారతి గోపాలాచార్య గారి ఆశీర్వచనంతో దిగువ గోపురము వద్ద నిర్వహించబడిన సంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి పేదలకు అండ

## - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** సీఎం సహాయనిది పేదలకు అండ అని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి మండల పరిధిలోని గుండూరు గ్రామానికి చెందిన తుమ్మల శేఖర్ అనారోగ్యానికి గురై హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయాన్ని కుటుంబ సభ్యు లు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా శుక్రవారం ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి చెక్కును హైదరాబాదులోని ఆయన నివాసంలో కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కృషి చేస్తుందన్నారు, ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సురభి వెంకటేశ్వర రావు, నాయకులు రామకృష్ణ, నంబి శంకర్, రాములు యాదవ్, వెంకటయ్య యాదవ్, వెంకట్ రెడ్డి, పోతరపల్లి మహేందర్, సురేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామీణ అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండలంలో శుక్రవారం కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తుడిమేగా రెడ్డి పాల్గొనడం జరిగింది. కొత్త రేషన్ కార్డులను ఎమ్మెల్యే మెగా రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని వారు అన్నారు. పదేళ్ల రాష్ట్రాన్ని పరిపాలించి ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వడానికి బిఆర్ఎస్ పార్టీకి చేత కాలేదని అన్నారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన మంచి కార్యక్రమాల గురించి, పథకాల గురించి వారు ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# అచ్చంపేట నూతన మున్సిపల్ కార్యాలయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

## - 11వ తేదీన రాష్ట్ర ఉపాధి కార్మిక శాఖ మంత్రిచే ప్రారంభోత్సవం



**అచ్చంపేట అర్బన్ మేజర్‌న్యూస్:** అచ్చంపేట పట్టణంలో నూతనంగా నిర్మించిన మున్సిపల్ భవనంలో జరుగుతున్న పనులను పరిశీలించి మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ శాఖ అధికారులను ఆదేశించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన రాష్ట్ర ఉపాధి కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా నూతన మున్సిపల్ కార్యాలయాన్ని ప్రారంభిస్తామని తెలిపారు కావున అధికారులు ప్రజాప్రతినిధులు బాధ్యతతో త్వరగా పనులను పూర్తిచేయాలని ఆదేశించడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు , మున్సిపల్ కమిషనర్ మురళి, మున్సిపల్ శాఖ అధికారులు కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదవ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

## - హన్వాడ మండలం టంకర మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జడ్.పి.ఉన్నత పాఠశాల ను తనిఖీ చేసిన కలెక్టర్



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** విద్యార్థులకు ఉత్తమ బోధనతో పదవ తరగతి పరీక్షల్లో నూరు శాతంఉత్తీర్ణత ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శుక్రవారం హన్వాడ మండలంలో టంకర గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత మనల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 1వ తరగతికి వెళ్లి విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యం పరీక్షించారు.1,2 అంకెలు చదివించారు. విద్యార్థులు అందరూ బాగా చెప్పడంతో కలెక్టర్ సంతోషం వ్యక్తం చేసి అభినందించారు. 10వ తరగతి భౌతిక శాస్త్రం జరుగుతున్న క్లాస్ పరిశీలించారు. విద్యార్థులలో పాఠ్యాంశాలు, ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. 10 వ తరగతిలో గత సంవత్సరం ఉత్తీర్ణత శాతం గురించి అడిగారు గత సంవత్సరం 32 మందికి 20 మంది ఉత్తీర్ణులు అయ్యారని ఉపాధ్యాయులు తెలిపారు. ఉత్తీర్ణత శాతం తక్కువగా ఉందని, ఈ సంవత్సరం 10 వ తరగతి లో 44 మంది విద్యార్థులు అందరూ ఉత్తీర్ణులు అయ్యేలా ఉపాధ్యాయులు వెనుక బడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు .ఎం.పి.డి. ఓ పాఠశాల పట్ల ప్రత్యేకంగా పర్యవేక్షణ చేయాలని అన్నారు. 9 వ తరగతి లో గణితం డిజిటల్ బోధన పరిశీలించారు. అక్కడి నుండి ఏ ఐ ల్యాబ్ ను పరిశీలించింది స్కూల్ పై అంతస్తులో ఉన్న ఏ ఐ లాబ్ ను కిందికి మార్చాలని సూచించారు. అన్ని పాఠశాలలో నిర్మాణంలో ఉన్న డైనింగ్ హాల్, టాయిలెట్స్ లను పరిశీలించి అసంపూర్తిగా ఉన్న పనులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాల ప్రాంగణమంతా తిరిగి పరిసరాలను పరిశీలించారు. తర్వాత మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు తరగతి గదుల్లోకి ప్రవేశించి విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం పాఠశాల సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పదో తరగతి ఉత్తీర్ణ శాతం పెంచడంతో పాటు నాణ్యమైన విద్యా బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. గ్రామంలో పల్లె దవాఖాన తనిఖీ చేశారు .గ్రామంలో డెంగు మలేరియా వ్యాధులు ఏమైనా ఉన్నాయా? ఫీవర్ సర్వే చేస్తున్నారా? ఎన్ని ఇండ్లు సర్వే చేశారు అని అడిగారు.ఈ రోజు 25 ఇండ్లు సర్వే చేశాం అని వైద్య సిబ్బంది తెలిపారు.మందులు అందుబాటులో ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు.జిల్లా కలెక్టర్ తో పాటు ఎం.పి.డి. ఓ యశోద తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి అవార్డులను ప్రధానం చేసిన కలెక్టర్



**నర్వ మేజర్ న్యూస్:** నీతి ఆయోగ్ - ఆకాంక్ష బ్లాక్ కార్యక్రమం కింద శుక్రవారం జిల్లా అధికారులు, నర్వ మండల అధికారులు మరియు సంపూర్ణ అభియాన్ సమ్మాన్ సమరోహ్ కింద నర్వలోని ఫ్రంట్‌లైన్ కార్మికులకు సౌకర్యాలు కల్పించడానికి జిల్లా కేంద్రంలోని శీలా గార్డెన్స్ లో జిల్లా స్థాయి అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధ్యక్షత వహించి సంపూర్ణ అభియాన్ - ఆరోగ్యం, పోషకాహారం, వ్యవసాయం మరియు సామాజిక అభివృద్ధి రంగాల నుండి సూచికల సంతృప్తత గురించి మాట్లాడారు. నర్వ బ్లాక్‌లోని జిల్లా అధికారులు, మండల అధికారులు, ఫ్రంట్‌లైన్ కార్మికులకు అవార్డులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ నిజాయితీగా పని చేయాలని మరియు కే పీ ఐ సూచికలను సంతృప్తి పరచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీ ఆర్ డి ఓ/ నోడల్ అధికారి మొగులప్ప,జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, డాక్టర్ శైలజ, నర్వ ఎంపీడీవో శ్రీనివాస్, సిడిపిఒ, మెప్మా అధికారులు, నీతి ఆయోగ్ కోఆర్డినేటర్, మండల అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు,ఉపాధ్యాయులు, ఏ ఎన్ ఎం లు, ఏ ఈ ఓ లు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్య వంతులు : వైద్యాధికారి. శిరీష



**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించినప్పుడే సంపూర్ణ ఆరోగ్యవం తులుగా జీవిస్తారని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు శిరీష తెలి పారు. మండల కేంద్రంలోశు క్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు శిరీష ఆధ్వర్యంలో డ్రై డే కార్యక్రమాన్నీ నిర్వహించారు ఈ సందర్భంగా వైద్య అధికారి వార్డులలో సందర్శించారు ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే రోగాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే వ్యాధులు దరి చేరవని ఆమె తెలిపారు. భోజనం చేసేముందు తర్వాత చేతులను శుభ్రంగా కడుక్కోవాలన్నారు. నీటి నిల్వ ఉన్నచోట పెట్రోల్, కిరోసిన్, చల్లితే దోమల ఉత్పత్తిని నాశనం చేయవచ్చన్నారు. వేడి చేసిన నీటిని, ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలన్నారు. ఎవరైనా అనారోగ్యాల పాలైతే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో పి హెచ్ ఎన్ శోభ రాణి, ఏఎన్ఎం పద్మావతి, ఆశా వర్కర్లు ,ఆరోగ్య సిబ్బంది, పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, మూసాపేట, కౌకుంట్ల,
నారాయణపేట జిల్లా : కోస్గి, కోస్గి రూరల్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757